11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 98 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : నరసరావుపేట ఆదివారం 14 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 98 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : NARASARAO PETA SUN 14 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form Narasarao Peta,Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



## ఇక జీవితంలో నగరిలో గెలవలేవు

### రోజాకు స్థానిక నేతల వార్నింగ్

- రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనన్న టీడీపీ నేతలు
- ఇకపై నగరిలో రోజా గెలవడం అసాధ్యమని స్పష్టీకరణ
- తాము పార్టీ మారడానికి రోజానే కారణమని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:మాజీ మంత్రి, వైసీపీ నేత రోజాపై సొంత నియోజకవర్గం నగరి టీడీపీ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రోజా రాజకీయ జీవితం తాము పెట్టిన భిక్షేనని, ఆమె అహంకారంతో మాట్లాడుతున్నారని

వివరాలు 2లో..

## నా ఉన్నతికి కారణం ఉపాధ్యాయులే..
# విద్యతో పాటు విలువలు ముఖ్యం

- మంగళగిరి డాన్ బాస్కో పాఠశాల స్వరో?త్సవాలకు హాజరైన మంత్రి లోకేశ్
- పాఠశాలకు పూర్తి సహకారం అందిస్తానని విద్యాశాఖ మంత్రిగా హామీ
- కలిసికట్టుగా పాఠశాలను బలోపేతం చేద్దామని పిలుపు



పెన్ పవర్ డెస్క్:విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో, మానవతా విలువలు కూడా అంతే ముఖ్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. తాను ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నానంటే దానికి తన ఉపాధ్యాయులే కారణమని ఆయన గుర్తుచేసుకున్నారు. మంగళగిరిలోని డాన్ బాస్కో ఉన్నత పాఠశాల స్వరో?త్సవ వేడుకలకు లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందరరేగా ఆయన పాఠశాల ఆవరణలో స్వరో?త్సవ శిలాఫలకాన్ని, నూతన సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు.
అనంతరం జరిగిన సభలో లోకేశ్ మాట్లాడుతూ.. "డాన్ బాస్కో అంటే ప్రేమ, సేవ. అనాథలకు అండగా నిలుస్తూ, ఇల్లు లేని వారికి నీడ కల్పిస్తూ, ఆకలితో ఉన్నవారికి అన్నం పెడుతున్న గొప్ప వ్యవస్థ ఇది. 50 ఏళ్లుగా దివ్యాంగులకు అండగా నిలుస్తూ వారి పురోభివ ృద్ధికి క ృషి చేస్తోంది" అని ప్రశంసించారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 35 పాఠశాలల ద్వారా విద్యతో పాటు విలువలను అందిస్తోందని కొనియాడారు.పాఠశాల ఎదుర్కొంటున్న సమస్యలపై స్పందిస్తూ, ఎయిడెడ్ వ్యవస్థ రద్దయిన విషయాన్ని ప్రస్తావించారు. విద్యాశాఖ మంత్రిగా పాఠశాలకు అన్ని విధాలా అండగా నిలబడి, సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. విద్యార్థులు ఏ స్థాయికి వెళ్లినా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, పాఠశాలను మర్చిపోవద్దని సూచించారు. అందరం కలిసికట్టుగా పనిచేసి డాన్ బాస్కో పాఠశాలను దేశంలోనే అదుతేమైన విద్యాసంస్థగా తీర్చిదిద్దుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి తదితరులు పాల్గొన్నారు.

## కోటి సంతకాల తరలింపు...
### జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ



- కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై వైసీపీ నిరసన
- కోటి సంతకాల సేకరణ కార్యక్రమంపై డీజీపీకి లేఖ
- సంతకాల పత్రాలను గవర్నర్‌కు సమర్పించనున్న జగన్

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ తన ఉద్యమాన్ని ఉద్ధ ృతం చేసింది. ఇందులో భాగంగా చేపట్టిన 'కోటి సంతకాల సేకరణ' కార్యక్రమానికి సంబంధించి వాహన ర్యాలీలకు అనుమతి ఇవ్వాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర డీజీపీకి అధికారికంగా లేఖ రాసింది. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఈ మేరకు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.

వివరాలు 2లో..

## తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...
### కొన్ని గంటల్లోనే నిధులు మంజూరు చేసిన పవన్



- అంధుల క్రికెట్ కెప్టెన్ దీపిక విజ్ఞప్తికి డిప్యూటీ సీఎం తక్షణ స్పందన
- మా ఊరికి రోడ్డు లేదని చెప్పడంతో గంటల వ్యవధిలోనే చర్యలు
- మడకశిర నియోజకవర్గంలోని తంబలహెట్టి గ్రామానికి రోడ్ల నిర్మాణం
- రెండు రోడ్ల కోసం మొత్తం రూ.6.2 కోట్ల నిధులు మంజూరు

పెన్ పవర్ డెస్క్:ఇటీవల వరల్డ్ కప్ భారత అంధుల మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక చేసిన ఒక విజ్ఞప్తిపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గంటల వ్యవధిలోనే స్పందించి, ఆమె స్వగ్రామానికి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పరిపాలనలో తనదైన వేగాన్ని చూపిస్తూ, ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకున్నారు.వివరాల్లోకి వెళితే.. తన స్వగ్రామమైన మడకశిర నియోజకవర్గం, అమరాపురం

వివరాలు 2లో..

## ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..
# హాజరుకానున్న సీఎం చంద్రబాబు



- కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్
- ఈ నెల 16న అపాయింట్‌మెంట్ లెటర్లు
- మంగళగిరిలో కార్యక్రమం... పాల్గొననున్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఏర్పాట్లను పరిశీలించిన హోంమంత్రి వంగలపూడి అనిత
- అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులు హాజరయ్యేలా ఏర్పాట్లు

వివరాలు 2లో..

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..
# భూములివ్వకుంటే సేకరణే!



- అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం
- ల్యాండ్ పూలింగ్‌కు భూములివ్వని రైతులతో మరోసారి చర్చలు
- సమీకరణ కుదరకపోతే వచ్చే నెలలో భూసేకరణ నోటిఫికేషన్
- ప్లాట్ల విషయంలో ప్రతినెలా వాస్తు మార్పులు సాధ్యం కాదన్న కేంద్రమంత్రి

వివరాలు 2లో..

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- కాగ్నిజెంట్ రాకతో వేలాదిగా ఉద్యోగావకాశాలన్న మంత్రి
- గత ప్రభుత్వ హయాంలో విశాఖ గంజాయి హబ్‌గా మారిందని విమర్శ
- అభివృద్ధిని చూసి ఓర్వలేకే వైసీపీ అసత్య ప్రచారం చేస్తుందన్న వాసంశెట్టి సుభాశ్



పెన్ పవర్ డెస్క్:సీఎం చంద్రబాబు నేత ృత్వంలో విశాఖపట్నం నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా, ఐటీ-పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇటీవల విశాఖలో ప్రారంభమైన కాగ్నిజెంట్ సంస్థ ద్వారా వేలాది ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.ఈ అభివ ృద్ధిని చూసి ఓర్వలేక

వివరాలు 2లో..

## ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు
### మైక్రోసాఫ్ట్ ఇండియా హెడ్ పునీత్ చందోక్



- స్థిరమైన ఉద్యోగాల శకం ముగిసిందన్న పునీత్
- ఏఐ ఉద్యోగాలను దొంగిలించదు, వాటి స్వరూపాన్ని మారుస్తుందని వెల్లడి
- నేర్చుకోవడానికి నిరాకరించడమే ఉద్యోగాలకు అసలైన ముప్పు అని హెచ్చరిక

పెన్ పవర్ డెస్క్:ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ప్రస్తుత ఉద్యోగాల భవిష్యత్తుపై మైక్రోసాఫ్ట్ ఇండియా, సౌత్ ఏషియా ప్రెసిడెంట్ పునీత్ చందోక్ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్ ప్రపంచంలో స్థిరమైన, దీర్ఘకాలిక ఉద్యోగాలు అనుభవిస్తున్న మన తరమే చివరిదని, భవిష్యత్తులో ఉద్యోగాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ఆయన అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఏఐ టూర్‌లో భాగంగా సీఈఓ సత్య నాదెళ్ల కార్యక్రమం

వివరాలు 2లో..

## మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్



- మరోసారి వార్తల్లో తిరువూరు ఎమ్మెల్యే
- సొంత పార్టీ మండల అధ్యక్షుడిపై వాట్సాప్ స్టేటస్‌తో ఆరోపణలు
- పేకాట క్లబ్ నడుపుతున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ మరోసారి వివాదానికి కేంద్ర బిందువుగా మారారు. సొంత పార్టీ నేతలే లక్ష్యంగా

వివరాలు 2లో..

## రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య.. పని చేయకుండానే పదవులా?



- పనితీరు చూపించకుండానే ఉన్నత పదవులు ఆశిస్తున్నారని భగవంత్ మాన్ ఎద్దేవా
- ముందు పని చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని వ్యాఖ్య
- ప్రజాస్వామ్యంలో అధికారాన్ని సంపాదించుకోవాలి కానీ డిమాండ్ చేయకూడదని హితవు

వివరాలు 2లో..

## మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన చర్యలతో విజయం సాధిస్తాం

- ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని వ్యాఖ్య
- భారత్‌కు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉందన్న అనిల్ చౌహాన్
- విధుల్లో నిర్లక్ష్యం పనికి రాదని, ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులన్న అనిల్ చౌహాన్



పెన్ పవర్ డెస్క్:మాటలతో యుద్ధాలను గెలవలేమని, స్పష్టమైన చర్యల ద్వారానే విజయం సాధ్యమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ, తామే విజయం సాధించామని ఆ దేశం ప్రకటనలు చేసుకుంటున్న నేపథ్యంలో ఆయన ఈ విధంగా స్పందించారు.

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# జగన్ కు ఇక ఛాన్స్ లేనట్లేనా? రీజన్ అదేనా?

వైఎస్ జగన్ ఆశలు 2029 ఎన్నికల్లో కూడా నెరవేరేటట్లు కనిపించేటట్లు లేదు. ఇందుకు అనేక కారణాలున్నాయి. కూటమి ప్రభుత్వం అనేక తప్పిదాలు చేసినప్పటికీ వారు జనంలో ఉంటున్నారు. ఇప్పటికే చంద్రబాబు నాయుడు కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అధికారంలో ఉంటేనే అభివ ృద్ధి సాధ్యమవుతుందని చెబుతున్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ నినాదం ప్రజల్లోకి బాగా వెళ్లినట్లు కనిపిస్తుంది. కూటమి కలిసి ఉన్నంత కాలం జగన్ అధికారంలోకి వచ్చే అవకాశాలు ఉండకపోవచ్చని ఉండవల్లి అరుణ్ కుమార్ వంటి వారు కూడా చెబుతున్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుల రాజకీయాలకు ఎక్కువగా ప్రాధాన్యత ఉంటుంది. అదే సమయంలో కూటమి ప్రభుత్వం కూడా సంక్షేమ పథకాలను విస్మరించడం లేదు.

**మూడు జిల్లాలు మినహా...**

వైసీపీకి ప్రస్తుతం రాయలసీమలోని మూడు జిల్లాల్లో తప్పించి ఎక్కడా బలం పుంజుకోలేదన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. రాయలసీమలోనూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల్లో మాత్రమే వైసీపీ ఈ రెండేళ్లలో కాస్త పుంజుకుందని, కానీ కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి జిల్లాల్లో వైసీపీ పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నది విశ్లేషకుల అంచనా. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న నిర?యాలు కొన్ని ప్రజల్లో అసంత ృప్తికి గురి చేసినప్పటికీ అది వైసీపీకి ప్లస్ అయ్యేంతగా లేవన్నది వాస్తవం. ఎందుకంటే కొద్దో గొప్పో.. బతిమాలి కేంద్రం నుంచి నిధులను తీసుకు రావడంలో చంద్రబాబు ఒకింత సక్సెస్ అవుతుండటంతో వైసీపీ వైపు చూసే అవకాశం లేదంటున్నారు.

**కూటమి కలసి ఉన్నంత కాలం...**

ముఖ్యంగా పవన్ కల్యాణ్ వంటి వారు కూటమిలో మిత్రులుగా ఉండటం కూడా కలసి వచ్చే అంశమే. జనసేనకు ఓటింగ్ లేకపోయినా సామాజికవర్గం, ఫ్యాన్స్ బలం పోలింగ్ కేంద్రాల వద్ద కూటమికి అండగా ఉంటుందన్న భావన వ్యక్తమవుతుంది. పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేశ్ లు నిత్యం జనంలో ఉండటంతో పాటు సమస్యల పరిష్కారానికి కొద్దో గొప్పో క ృషి చేయడం కూడా కలసి వచ్చే అంశంగా చెబుతున్నారు. కూటమికి, జగన్ ప్రభుత్వానికి మధ్య పోలిక పెట్టి చూస్తే పెద్దగా తేడా లేకపోవడం కూడా ఎన్డీఏ విజయానికి దోహదపడతాయంటున్నారు. అయితే ఎన్నికలకు ఇంకా మూడేళ్ల సమయం ఉండటంతో లెక్కలు మారే అవకాశాలు కూడా లేకపోలేదు. ఇప్పటి వరకూ అయితే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ ఛాన్స్ లేనట్లేనని అంటున్నారు.

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత..

# భూములివ్వకుంటే సేకరణే!

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద ృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివ ృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, “ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి” అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర?యం తీసుకుంటామని తెలిపారు.

తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర?యిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# కోటి సంతకాల తరలింపు...

## జిల్లాల కేంద్రాల నుంచి తాడేపల్లికి ర్యాలీలకు అనుమతి కోరిన వైసీపీ

- మొదటి పేజి తరువాయి

రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సేకరించిన కోటి సంతకాల పత్రాలు ఈ నెల 10వ తేదీన జిల్లా కేంద్రాలకు చేరుకున్నాయి. ఈ పత్రాలను డిసెంబరు 15న తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయానికి తరలించాల్సి ఉంది. ఈ సందర్భంగా జిల్లా కేంద్రాల నుంచి తాడేపల్లి వరకు వాహన ర్యాలీలు నిర్వహించనున్నట్లు వైసీపీ తెలిపింది. ఈ ర్యాలీలు, సంతకాల పత్రాల రవాణా సజావుగా సాగేందుకు అనుమతి అవసరమని, దీని కోసం అన్ని జిల్లాల ఎస్పీలకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని లేళ్ల అప్పిరెడ్డి తన లేఖలో డీజీపీని కోరారు. తాడేపల్లికి పత్రాలు చేరుకున్న అనంతరం, డిసెంబరు 18న పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్‌ను కలిసి ఈ సంతకాల పత్రాలను అధికారికంగా సమర్పిస్తారని లేఖలో పేర్కొన్నారు.

## ఏపీలో నూతన కానిస్టేబుళ్లకు ఈ నెల 16న నియామక పత్రాలు..

# హాజరుకానున్న సీఎం చంద్రబాబు

రాష్ట్రంలో కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల నిరీక్షణకు తెరపడనుంది. ఈ నెల 16వ తేదీన వారికి నియామక పత్రాలు అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. మంగళగిరిలోని ఏపీఎస్పీ 6వ బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగే ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించనున్నారు.ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ఈ కార్యక్రమం కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆమె స్వయంగా పరిశీలించారు.

డీఐజీ ఏసుబాబు, గుంటూరు జిల్లా ఎస్పీ వకుళ్ జిందాల్, బెటాలియన్ కమాండెంట్ నగేష్ బాబుతో కలిసి ఆమె ఏర్పాట్లను పర్యవేక్షించి, పలు సూచనలు చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా విస్త ృత ఏర్పాట్లు చేస్తున్నట్లు హోంమంత్రి తెలిపారు. ఈ మేరకు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

# రాహుల్, సిద్ధూలకు ఒకే సమస్య.. పని చేయకుండానే పదవులా?

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, పంజాబ్ కాంగ్రెస్ నేత నవజ్యోత్ సింగ్ సిద్ధూపై పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. క్షేత్రస్థాయిలో పనితీరు కనబరచకుండానే ఉన్నత పదవులు ఆశించడం వారిద్దరిలో ఉన్న ప్రధాన సమస్య అని ఆయన ఎద్దేవా చేశారు.“నన్ను ప్రధానిని చేయండి, నేను ఏదో ఒకటి చేస్తాను అని రాహుల్ గాంధీ చెబుతుంటారు. కానీ దేశ ప్రజలు మాత్రం.. ముందు మీరు ఏదైనా చేసి చూపించండి, ఆ తర్వాతే మిమ్మల్ని ప్రధానిని చేసే విషయం ఆలోచిస్తాం అంటున్నారు” అని మాన్ అన్నారు.

పంజాబ్‌లో నవజ్యోత్ సింగ్ సిద్ధూ కూడా ఇదే పద్ధతిని అనుసరిస్తున్నారని ఆయన విమర్శించారు. “నన్ను ముఖ్యమంత్రిని చేయాలని సిద్ధూ పంజాబ్ ప్రజలను కోరుతున్నారు. కానీ, ముందు మీ పనితీరు చూపించండి, ఆ తర్వాత ఆలోచిస్తామని ప్రజలు స్పష్టంగా చెబుతున్నారు” అని మాన్ తెలిపారు. అధికారాన్ని డిమాండ్ చేయడం కాదని, ప్రజాస్వామ్యంలో దాన్ని పనితీరుతో సంపాదించుకోవాలని హితవు పలికారు.

ఇటీవల నవజ్యోత్ సిద్ధూ భార్య నవజ్యోత్ కౌర్.. పంజాబ్ కాంగ్రెస్ నాయకత్వంపై విమర్శలు చేసిన నేపథ్యంలో భగవంత్ మాన్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. కాంగ్రెస్‌లో జవాబుదారీతనం, స్పష్టత లేవనడానికి ఇలాంటి బహిరంగ విమర్శలే నిదర్శనమని ఆయన పరోక్షంగా అన్నారు.

# ఇలాంటి ఉద్యోగాలు మన తరంతోనే ఆఖరు

- మొదటి పేజి తరువాయి

సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.“మీరూ నేనూ స్థిరమైన ఉద్యోగాలు కలిగి ఉండే చివరి తరం. మన పిల్లలు వివిధ రకాల పనుల పోర్ట్‌ఫోలియో (గిగ్ వర్క్) చేపడతారు” అని చందోక్ స్పష్టం చేశారు. ఏఐ ఉద్యోగాలను దొంగిలించదని, కేవలం వాటిని విడదీస్తుందని (అన్‌బండిల్) ఆయన వివరించారు. ఒకప్పుడు ఏదైనా ఒకటి నేర్చుకుని, జీవితాంతం అదే నైపుణ్యంతో కెరీర్‌లో కొనసాగే విధానం ఇకపై పనిచేయదని తెలిపారు.

మారుతున్న కాలంలో అసలైన ముప్పు టెక్నాలజీ కాదని, నేర్చుకోవడానికి నిరాకరించడమేనని చందోక్ హెచ్చరించారు. “ఈ కొత్త ఏఐ యుగంలో నిజమైన పింక్ స్లిప్ ఆటోమేషన్ కాదు, నేర్చుకోవడానికి నిరాకరించడమే” అని ఆయన అన్నారు. ప్రతిరోజూ అప్రస్తుతం కాకుండా ఉండేందుకు నిరంతరం యుద్ధం చేయాల్సిన అవసరం ఉందని, నేర్చుకోవడమనేది ఆక్సిజన్ మాస్క్ లాంటిదని ఆయన పోల్చారు.

ఇదే కార్యక్రమంలో మాట్లాడిన మైక్రోసాఫ్ట్ సీఈఓ సత్య నాదెళ్ల, ఏఐ యుగంలో డేటా అత్యంత కీలకమైన ఆస్తి అని అన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ ఏఐ సాధనాలు విజయవంతంగా పనిచేస్తున్నాయని తెలిపారు. మహారాష్ట్రలో సైబర్ భద్రత కోసం ప్రవేశపెట్టిన టూల్స్ వల్ల నాగ్‌పూర్‌లో సైబర్ నేరాల దర్యాప్తు సమయం 80 శాతం తగ్గిందని ఉదహరించారు. అదానీ సిమెంట్, యస్ బ్యాంక్, ఆదిత్య బిర్లా గ్రూప్ వంటి సంస్థలతో కలిసి ఏఐ ప్రాజెక్టులు చేపడుతున్నట్లు వివరించారు.ఏఐ యుగంలో రాణించాలంటే నిరంతర అభ్యసనం, నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్న వేళ, చందోక్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# మాటలతో యుద్ధాలు గెలవలేం, స్పష్టమైన చర్యలతో విజయం సాధిస్తాం

- మొదటి పేజి తరువాయి

శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ, క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర?యాలను అమలు చేయడం ద్వారానే నిజమైన ద ృఢత్వం లభిస్తుందని అన్నారు. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, దానివల్ల తరుచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు తలెత్తుతున్నాయని పాకిస్థాన్‌కు పరోక్షంగా బదులిచ్చారు.అదే సమయంలో, మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉండటం, సాయుధ దళాల నైపుణ్యం, ద ృఢమైన వ్యవస్థలు భారత్‌కు బలమని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయని తెలిపారు. ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందిందని కొనియాడారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితులనూ ఉపేక్షించేది లేదని, ఎవరి తప్పులకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవని, ఇప్పుడు సాంకేతికతదే కీలక పాత్ర అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని స్పష్టం చేస్తూ, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఇక జీవితంలో నగరిలో గెలవలేవు

- మొదటి పేజి తరువాయి

మండిపడ్డారు. ఈరోజు నగరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రీశైలం బోర్డు మాజీ చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి, పలువురు ఎంపీపీలు రోజాపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ.. “నగరిలో రోజా రాజకీయ భవిష్యత్తు ముగిసింది. ఇక ఆమె జీవితంలో ఇక్కడ గెలవలేదు. ఎంపీపీ ఎన్నికలు న్యాయబద్ధంగానే జరిగాయి. ‘ఓ అబ్బకు పుట్టావా’ అంటూ ఆమె మాట్లాడటం బాధాకరం. ఆమె ఎవరికి పుట్టారో తెలుసుకోవాలి. నియోజకవర్గ చరిత్రలోనే అత్యంత దారుణంగా ఓడిపోయింది రోజానే. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మా సత్తా ఏంటో చూపిస్తాం” అని హెచ్చరించారు.మరో నేత, వడమాలపేట జడ్పీటీసీ మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ.. రోజా ఫ్రస్ట్రేషన్‌తో మదమెక్కి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. “మేము పార్టీ మారలేదు. టీడీపీ తరఫున రెండుసార్లు ఓడిపోయి, పార్టీ మారి మా దయతో ఎమ్మెల్యే అయింది రోజానే. 2014కు ముందు ఆమె ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఏంటి? ఆమె వల్లే మేము పార్టీ మారాం” అని స్పష్టం చేశారు.సీనియర్ నేత అమ్ములు మాట్లాడుతూ.. “మేము సాయం చేస్తేనే రోజా నిలబడ్డారు. ఆమె, ఆమె కుటుంబం నగరిని దోచుకున్నారు. ఆమె నోటి వల్లే రాష్ట్రంలో వైసీపీకి ఈ గతి పట్టింది. నోరు అదుపులో పెట్టుకోకపోతే సహించేది లేదు” అని తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

# తమ ఊరికి రోడ్డు లేదన్న అంధుల క్రికెట్ జట్టు కెప్టెన్ దీపిక...

- మొదటి పేజి తరువాయి

మండలం, హేమావతి పంచాయతీ పరిధిలోని తంబలహెట్టికి సరైన రోడ్డు మార్గం లేక గ్రామస్థులు పడుతున్న ఇబ్బందులను దీపిక ఇటీవల ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ద ృష్టికి తీసుకెళ్లారు. ఆమె వినతిని స్వీకరించిన పవన్ కల్యాణ్, రోడ్డు వేయిస్తానని అక్కడికక్కడే హామీ ఇచ్చారు.ఆ హామీ ఇచ్చిన కొద్ది గంటల్లోనే పవన్ కల్యాణ్ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగారు. రోడ్లను పరిశీలించి నిర్మాణానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేశారు. హేమావతి నుంచి తంబలహెట్టి వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 3. 2 కోట్లు, గున్నేహళ్లి నుంచి తంబలహెట్టి వరకు 5 కిలోమీటర్ల రోడ్డుకు రూ. 3 కోట్లు అవసరమని అధికారులు నివేదిక ఇచ్చారు. ఈ అంచనాలకు ఉప ముఖ్యమంత్రి వెంటనే ఆమోదం తెలిపి, మొత్తం రూ. 6. 2 కోట్ల నిధులను మంజూరు చేశారు. అడిగిన వెంటనే హామీ ఇవ్వడమే కాకుండా, గంటల వ్యవధిలోనే నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మరో వివాదంలో తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్

- మొదటి పేజి తరువాయి

ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, పెడుతున్న పోస్టులు రాజకీయంగా ప్రకంపనలు స ృష్టిస్తున్నాయి. విజయవాడ ఎంపీ కేశినేని చిన్నిపై చేసిన ఆరోపణల వివాదం ఇంకా చల్లారకముందే, ఆయన మరో కొత్త వివాదానికి తెరలేపారు.తాజాగా, విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావును టార్గెట్ చేస్తూ కొలికపూడి పెట్టిన వాట్సాప్ స్టేటస్ దుమారం రేపుతోంది. “నువ్వు దేనికి అధ్యక్షుడివి? పేకాట క్లబ్‌కా? కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ మ్యాచ్. పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే.. నువ్వు నిజంగా రాయల్” అంటూ ఆయన తన స్టేటస్‌లో ఘాటుగా విమర్శించారు. రాయల సుబ్బారావు, ఎంపీ కేశినేని చిన్ని వర్గానికి చెందిన వ్యక్తిగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే కొలికపూడి ఆయన్ను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది.గతంలో ఎంపీ కేశినేని చిన్నిపై కొలికపూడి తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించేందుకు చిన్ని డబ్బులు డిమాండ్ చేశారని, మాఫియాలను ప్రోత్సహిస్తున్నారని ఆరోపించారు. ఈ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ కావడంతో పార్టీ క్రమశిక్షణా సంఘం విచారణ జరుపుతోంది. ఈ కమిటీ ముందు హాజరై కొలికపూడి వివరణ కూడా ఇచ్చారు.పాత వివాదంపై క్రమశిక్షణా కమిటీ ఇంకా ఎలాంటి నిర?యం తీసుకోకముందే, కొలికపూడి మరోసారి సొంత పార్టీ నేతపై ఆరోపణలు చేయడం పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కొత్త వివాదంపై టీడీపీ అధిష్ఠానం ఎలా స్పందిస్తుందోనన్న ఆసక్తి రాజకీయ వర్గాల్లో నెలకొంది.

# విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

- మొదటి పేజి తరువాయి

వైసీపీ నేతలు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో విశాఖను గంజాయి, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కాగితాలపై పెట్టుబడులు చూపించి, నకిలీ పెట్టుబడిదారుల పేరుతో భూములు కేటాయించే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఈ విధానాల వల్లే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు.మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయంగా హాస్యాస్పదంగా ఉందని సుభాశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత తీసుకొచ్చామని మంత్రి వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, సీఎం చంద్రబాబు ప్రతి పెట్టుబడిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివ ృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.

పెన్ పవర్
తెలుగు దిన పత్రిక
ప్రశ్నించడం మన హక్కు
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఏఎంజిలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 13 :చిలకలూరిపేట: పట్టణంలో గల ఏ ఎం జి సంస్థ ప్రాంగణంలో సెమీ క్రిస్మస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్థలోని వివిధ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న డైరెక్టర్ డాక్టర్ అరుణ కుమార్ కంటి మహంతి మాట్లాడుతూ క్రీస్తు జననం ప్రపంచానికి వెలుగు తెచ్చింది అన్నారు. ఏఎంజి వ్యవస్థాపకులు సువార్తికులు జాన్ దేవిడ్ , డాక్టర్ సత్యవేదమ్మల ద్వారా ఏర్పడిన ఎఎంజి సంస్థ వేలాదిమంది కుటుంబాల్లో వెలుగులు నింపిందని అన్నారు. బిషప్ నందమూరి క్రిస్టరు క్రిస్మస్ సందేశాన్ని అందించారు. దేవుడు తనకు తాను తగ్గించుకొని సమస్త మానవాళికి కోసం లోక రక్షకుడిగా మానవ రూపంలో క్రీస్తు జన్మించాడు .క్రీస్తు ప్రేమను కలిగి ప్రతి ఒక్కరు జీవించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేకును కట్ చేసి అందరికీ కేకులనుపంచారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఫార్ కార్నర్స్ అధినేత డాక్టర్ జెస్సి ఎస్ బర్నాబాస్ అధ్యక్షత వహించిగా, బోర్డు సభ్యులు సాంబయ్య , మోజస్ , పాస్టర్లు పీటర్ , ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ జోనల్ పోటీలు

## విద్యార్థులు బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించాలి-ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13: విద్యార్థులంతా బాల్యం నుంచే విభిన్నంగా ఆలోచించే ద ృక్పథాన్ని అలవర్చుకోవాలని నరసరావుపేట ఎంపీ, విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీక ృష?దేవరాయలు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నరసరావుపేట పట్టణంలోని కోడెల శివప్రసాద్ స్టేడియంలో రెండు రోజుల పాటు నిర్వహించిన విజ్ఞాన్ బాల మహోత్సవ్ జోనల్ పోటీలు శనివారం అంగరంగ వైభవంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ లావు శ్రీక ృష?దేవరాయలు మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రియేటివిటీ, ఇన్నోవేషన్, విభిన్న ఆలోచనలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మూడు వ్యాపకాలను %--% ఒక ఇండోర్ గేమ్, ఒక అవుట్‌డోర్ గేమ్, ఒక వ్యక్తిగత హాబీని అభివ ృద్ధి చేసుకోవాలన్నారు. ఈ మూడు వ్యాపకాలు సమతుల్యంగా పెంపొందితే, విద్యార్థులు కోరుకున్న లక్ష్యాలను సులభంగా సాధించగలుగుతారన్నారజీవితంలో ఎప్పుడూ సెల్ఫ్ రెస్పెక్ట్, ఇంటిగ్రిటీ విషయంలో రాజీపడకూడదని, తల్లిదండ్రులు గర్వపడేలా మన పనులు ఉండాలని హితవు పలికారు. దేశం మీలాంటి యువతపై ఆశలు పెట్టుకుందని, మీ జీవిత కథలో మీరే హీరోలుగా మారాలని, మీరు ఏమి సాధించాలనుకుంటున్నారో అది సాధించే వరకూ అలసట లేకుండా క ృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు ఎప్పుడూ నవ్వుతూ, సంతోషంగా, పాజిటివ్ ద ృక్పథంతో జీవించాలని, ఇతరులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. మంచి స్థాయికి ఎదగాలన్నారు: ఈ సందర్భంగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు మాట్లాడుతూ, విద్యార్థులందరూ బాగా చదువుకుని మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇటువంటి ఉత్సవాల్లో పాల్గొనడం ద్వారా సమాజంలో ఎలా మెలగాలి, సమూహంతో ఎలా పనిచేయాలి అన్నది తెలుస్తుందన్నారు. ప్రతి విద్యార్థి ఎమోషనల్‌గా, మెంటల్‌గా ధ ృఢంగా ఉండాలని, ఓటములను తట్టుకునే మానసిక స్థైర్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారుప్రతి విద్యార్థికి జీవితంలో స్పష్టమైన లక్ష్యం ఉండాలన్నారు, ఆ లక్ష్యాన్ని సాధించే వరకు అవిశ్రాంతంగా శ్రమించాలని చెప్పారు. మారుతున్న జీవనశైలిలో ఆరోగ్యంగా ఉండాలంటే ఏదో ఒక క్రీడలో ఆసక్తి చూపాలన్నారు. సమూహ క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సమన్వయం పెరుగుతాయని అయన వివరించారువిజ్ఞాన్ బాల మహోత్సవ్ నరసరావుపేట జోనల్ విజేతలు. విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా బాలబాలికలకు నిర్వహించిన వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, చెస్, 100 మీటర్లు, 800 మీటర్లు, 4 %ఇ% 100 రిలే, లాంగ్ జంప్, షాట్‌పుట్ తదితర క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ట్రోఫీలు, ప్రశంసా పత్రాలు, విలువైన నగదు బహుమతులు అందజేశారు. అండర్ 14 బాయ్స్ - 4 %ఇ% 100 రిలే - లయోలా హై స్కూల్, వినుకొండ, మొదటి స్థానం, సంసిద్ధ హై స్కూల్ వినుకొండ రెండవ స్థానఅండర్ 17 బాయ్స్ - 4 %ఇ% 100 రిలే - లయోలా హై స్కూల్, వినుకొండ, మొదటి స్థానం, సింధు హై స్కూల్, నరసరావుపేట రెండవ స్థానంఅండర్ 14 బాలికలుసింధు హై స్కూల్ నరసరావుపేట మొదటి స్థానం, సంసిద్ధ హై స్కూల్ వినుకొండ రెండో స్థానం, అండర్ 17 గర్ల్స్ జడ్పీహెచ్ఎస్ ఎస్ బి పురం మొదటి స్థానం, విద్యా వికాస్ హై స్కూల్ పెనుకొండ రెండో స్థానం, అండర్ 17 బాయ్స్ ఖోఖో గీతం స్కూలు, వినుకొండ మొదటి స్థానం, శర్మ స్కూల్ వినుకొండ రెండో స్థానం, అండర్ 17 గర్ల్స్ ఖోఖజడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ కొచ్చర్ల మొదటి స్థానం, సంసుద్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, నరసరావుపేట రెండో స్థానం సాధించారు. వందకుపైగా విద్యాసంస్థల నుంచి పాల్గొన్న విద్యార్థులు ఈ బాల మహోత్సవ్‌లో నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల్లోని 56పైగా పాఠశాలల నుంచి వేలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగిన ఈ పోటీల్లో 2,000 మందికి పైగా విద్యార్థులు వివిధ క్రీడాంశాల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు. విజేతలకు సర్టిఫికెట్లు, మెమెంటోలు, నగదు బహుమతులు అందజేయగా, ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్క ృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీకి చెందిన డీన్లు, విభాగాధిపతులు, కోచ్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు

## 16న కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాల జారీ కార్యక్రమ ఏర్పాట్లు....



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్, 13.మంగళగిరిలోని ఏ పి ఎస్ పి 6వ బెటాలియన్ ను రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి.అనిత సందర్శించి, అక్కడ జరుగుతున్న కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం పటిష్టమైన ఏర్పాట్లు చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కలసికట్టుగా క ృషి చేయాలని పోలీస్ ఉన్నతాధికారులకు ఆమె సూచించారక్షేత్ర స్థాయిలో పోలీస్ ఉన్నతాధికారులతో కలసి పర్యటించి, సభా వేదిక నిర్మాణాన్ని, వేదిక వద్దకు చేరుకునే మార్గాలను, పార్కింగ్ ప్రదేశాలను, వీవీఐపీ, వీఐపీల కోసం చేస్తున్న ఏర్పాట్లను, ఇతర జిల్లాల నుండి కార్యక్రమానికి వచ్చే అభ్యర్థులకు, వారి బంధువులు, బందోబస్తుకు వచ్చే పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి కల్పించవలసిన వసతులు తదితరాల గురించి సమీక్ష నిర్వహించి, ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా పటిష్టంగా కార్యక్రమ ఏర్పాట్లు చేయాలని, తగినంత మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఐజీ సత్య యేసు బాబు , గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ , బెటాలియన్ కమాండెంట్( ఎస్పీ) నగేష్ , జిల్లా అదనపు ఎస్పీ ఏటీవీ రవికుమార్ పాల్గొన్నారు

## త్రో బాల్ ఆటల పోటీలలో సంతమాగులూరు మహిళల టీచర్ల విజయం



పెన్ పవర్, డిసెంబర్ 13, అద్దంకి : త్రో బాల్ ఆటల పోటీలలో సంతమాగులూరు మహిళల టీచర్ల విజయం సాధించారని మండల విద్యాశాఖధికారి వేమవరపు కోటేశ్వరరావు తెలిపారు. శనివారం బాపట్ల జిల్లా మండల కేంద్రమైన ఇంకొల్లు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన టీచర్స్ డివిజనల్ ఆటల పోటీలలో సంతమాగులూరు మహిళల టీచర్ల త్రో బాల్ జట్టు విజయం సాధించారు. జే పంగులూరు, ఇంకొల్లు, పర్చూరు, బల్లికురవ మండలాల జట్లపై విజయం సాధించి, చీరాల డివిజన్ విజేతగా నిలిచారన్నారు. సంతమాగులూరు మండల విద్యాశాఖ అధికారులు వి. కోటేశ్వరరావు, దార్ల దినేష్ ప్రోత్సాహంతో, వ్యాయామ ఉపాధ్యాయులు పేరం శ్రీనివాసరావు, శ్రీనివాసరెడ్డి, వెంకట్రావు, వీరేంద్ర,నజీమా పర్యవేక్షణలో ఈ త్రో బాల్ ఆటల పోటీలకు మహిళా ఉపాధ్యాయిని లను ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరిగిం దన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇంకొల్లు ఎంఈఓ శ్రీనివాసరావు, స్థానిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, జిల్లా పాఠశాల ఆటల కార్యదర్శి ప్రతిమ, చీరాల డివిజన్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు.. విద్యార్థుల సమస్యల పరిష్కారం..

**-పాఠశాలల అభివృద్ధిలో లోకేశ్ మార్క్ పనితీరు చూస్తున్నాం-విద్యాశాఖ మంత్రిగా లోకేశ్ ఉండటం ఉపాధ్యాయులకు వరం**

**ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 13 :చిలకలూరిపేట: విద్యాశాఖ మంత్రిగా నారాలోకేశ్ బాధ్యతలు నిర్వరిస్తుండటం ఉపాధ్యాయులకు వరమని, వారి సమస్యలతో పాటు, పాఠశాలల అభివ ృద్ధిలో ఆయన మార్క్ పనితీరు చూస్తున్నామని, మెగా డీఎస్సీ కల నిజం చేయడం ద్వారా వేలమంది ఆశల్ని, ఆకాంక్షల్ని నెరవేర్చారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిలకలూరిపేటలోని అమరావతి రెసిడెన్సీ నందు నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏపీ ఉర్దూ అకాడమీ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరై, ఉపాధ్యాయుల్ని సన్మానించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు.ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న లోకేశ్ ప్రకటనతో భావి ఉపాధ్యాయుల కలలు నిజం కానున్నాయి.ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహిస్తామన్న మంత్రి లోకేశ్ ప్రకటన ఉపాధ్యాయులు కావాలనుకుంటున్న ఎంతోమంది కలల్ని నిజం చేయబోతోందన్నారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయుల్ని చిన్నచూపు చూసిందని, విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్న ప్రత్తిపాటి.. భావితరాలను తీర్చిదిద్దే విద్యాబోధ కులకు సక్రమంగా జీతాలు ఇవ్వకుండా వేధించిందన్నారు. నాడు-నేడు పేరిట పవిత్రమైన విద్యావ్యవస్థకు పార్టీ రంగులద్ది స్వఛమైన చిన్నారుల మనసుల్ని కలుషితం చేసిందన్నారు. కూటమిప్రభుత్వ రాకతో ఉపాధ్యాయులు.. విద్యార్థుల సమస్యలు తీరిపోయి.. వారంతా ప్రశాంతంగా, స్వేఛగా తమ కర్తవ్య నిర్వహణపై ద ృష్టి పెట్టారని ప్రత్తిపాటి చెప్పారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పోటీచేసిన ఏ.ఎస్.రామక ృష?ను గెలిపిచేందుకు నాడు తీవ్రంగా శ్రమించామని, ఆయన గెలుపును తన భుజస్కంధాలపై వేసుకున్నానని ప్రత్తిపాటి తెలిపారు. సమాజంలో మార్పు తీసుకొచ్చేందుకు, ప్రజల ఆలోచనావిధానం మార్చేందుకు కూడా ఉపాధ్యాయులు క ృషి చేయాలని, కూటమిప్రభుత్వం మరో 15 ఏళ్లు అధికారంలో ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ల ఆలోచనల సాకారానికి ఉపాధ్యాయులు తమవంతు క ృషి చేయాలని ప్రత్తిపాటి సూచించారు. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చి ఆదాయం పెరిగితే ప్రజలకు మెరుగైన సంక్షేమంతో పాటు, ఉపాధ్యాయుల జీతభత్యాలకు, ఉత్తమ బోధనా విధానాలకు ఢోకా ఉండదని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై, సన్మానానికి పాత్రులైన ఉర్దూ ఉపాధ్యాయుల్ని ఈ సందర్భంగా ప్రత్తిపాటి పేరుపేరునా అభినందించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు ఏ.ఎస్.రామక ృష?, పరుచూరి అశోక్ బాబు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు

## హైవెండ్ లో బాక్స్ లంగడి ఉమ్మడి జిల్లాస్థాయి పోటీలు నిర్వహించటం అభినందనీయం డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 13చదువు తో పాటు హైవెండ్ హైస్కూల్ లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం అభినంద నీయమని కర్లపాలెం డిప్యూటి తహసీల్దార్ శ్రీదేవి అన్నారు ఉమ్మడి గుంటూరు జిల్లా బాక్సులంగడి క్రీడా అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్ -12 మరియు అండర్ -17 సంవత్సరముల బాల బాలికల ఎంపికలు “హై వెండ్ ప్రైమరిహైస్కూలు నందు శనివారం నిర్వహించారు ఈ పోటీలకు జిల్లాలోని పలు పాఠశాలల నుండి 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన క్రీడాకారులను కర్లపాలెం మండల డిప్యూటి తహసీల్దార్ శ్రీదేవి ,పాఠశాల కరస్పాండెంట్ పి. ఉదయ చంద్ర రావు ,జిల్లా కార్యదర్శి, మల్లెల శామ్యూలు వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు అభి నందించారు జిల్లా స్థాయి బాక్స్ లంగడి క్రీడా పోటీలను హైవెండ్ హైస్కూల్ లో నిర్వహించినందుకు యాజమాన్యం కు అభినందనలు తెలిపారు పాఠశాల వ్యాయామఉపాధ్యాయులు వీరశేఖర్ క్రీడలను పర్యవేక్షించారు ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈ నెల 21,-22 తేదీలలో నెల్లూరు జిల్లాలోని “డి.బి.యస్” ఇంజనీరింగ్ కళాశాలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా కార్యదర్శి మల్లెల సామ్యూల్ తెలిపారు ఈ కార్యక్రమంలో పిడి లు కోవూరి శ్రీనివాసరావు వెంకటేశ్వర్లు సుబ్బారెడ్డి మీసాల శ్రీనివాసరావు నవీన్ తదితరులు పాల్గొన్నారు



## కంచికచర్ల ఎక్సైజ్ శాఖ సీఐ, కానిస్టేబుల్స్ ను సన్మానించిన జడ్జి షేక్ రియాజ్...



స్టాఫ్ రిపోర్టర్, మచిలీపట్నం (పెన్ పవర్) డిసెంబర్ 13:కంచికచర్ల స్టేషన్ పరిధిలో ఈరోజు నందిగామ జే ఎఫ్ సి ఎం కోర్టులో జరిగిన మెగా లోక్ అదాలత్ లో 92 కేసులకు సంబంధించి...2,27, 365 రూపాయలు.జరిమానాలు విధించి కేసులు కొట్టివేయడం జరిగింది ..మెగా లోక్ అదాలత్ కు కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ సీఐ ఆశ్రఫున్నిసా బేగం కానిస్టేబుల్ రవి కిషోర్, భాస్కర్ పాల్గొన్నారు...కంచికచర్ల ఎక్సైజ్ స్టేషన్ వారు 92 కేసులు లోక్ అదాలత్ కు తీసుకవెళ్ళిన సందర్భంగా కంచికచర్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆశ్రఫున్నిసా బేగం మరియు కోర్టు కానిస్టేబుల్స్ రవి కిషోర్ ను గౌరవ జడ్జి షేక్ రియాజ్ సన్మానించినారు...

## చంగీస్ ఖాన్ పేటలో సెమీ క్రిస్మస్ వేడుకలు..



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 13 :ఎడ్లపాడు: మండల పరిధిలోని చంగీస్ ఖాన్ పేట గ్రామంలోని బున్నీ నగర్‌లో ముత్తయ్య పాస్టర్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రీ క్రిస్టినా, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కామినేని సాయిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా బట్టల పంపిణీ జరిపిన అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడారు. క్రిస్మస్ అనేది యేసుక్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రపంచవ్యాప్తంగా మతభేదం లేకుండా జరుపుకునే ప్రధాన మతపరమైన మరియు సాంస్కృతిక పండుగగా పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న జరిగే ఈ పండుగ రోజున చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు, కేకులు, బహుమతుల మార్పిడి, శాంతా క్లాజ్, క్రిస్మస్ చెట్లు, కరోల్స్ వంటి సంప్రదాయాలతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రేమ, ఆశ, శాంతి, దయలను ప్రపంచానికి అందించిన యేసు క్రీస్తును స్మరించుకోవడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశమని హెన్రీ క్రిస్టినా పేర్కొన్నారు. క్రైస్తవేతరులు కూడా ఈ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకుంటూ లౌకిక పండుగగా మార్చుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎలీషా, చంగీస్ ఖాన్ పేట సర్పంచ్ ఏనాదుల ఆంజనేయులు, మండల బీసీ సెల్ అధ్యక్షులు నాగేశ్వరరావు, గడ్డం శ్రీను, డి.సూర్యనారాయణ, మండలంలోని పాస్టర్లు పాల్గొన్నారు.

### భజరంగ్ జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యలపై రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు వినతిపత్రం



పెన్ పవర్, గుంటూరు, డిసెంబర్,13.:గుంటూరు నగరంలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంశెట్టి సుభాష్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి ఆహ్వానాన్ని మన్నించి వారి నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలను పరిష్కరించవలసిందిగా కోరుతూ, ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంత్రి వాసంశెట్టి సుభాష్ కి వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో ఎమ్మెల్యే భజరంగ్ జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యలను ప్రస్తావించారు. భజరంగ్ జ్యూట్ మిల్లు యాజమాన్యం 04.07.2015న లాకౌట్ ప్రకటించారని, లాకౌట్ అనంతరం రాజీనామా దాఖలు చేసిన ప్రతి కార్మికుడికి రూ.40,000/- చెల్లించేందుకు యాజమాన్యంతో ఒప్పందం కుదిరినప్పటికీ, కేవలం 200 మంది ఉద్యోగులకు మాత్రమే ఆ మొత్తాన్ని చెల్లించి, మిగిలిన సుమారు 800 మంది కార్మికులకు ఇప్పటికీ హామీ ఇచ్చిన రూ.40,000/- చెల్లించలేదని వినతిపత్రంలో స్పష్టం చేశారు. ఈ అంశాన్ని గుంటూరు కార్మిక శాఖ జాయింట్ కమిషనర్‌కు కూడా తెలియజేయగా, యాజమాన్యం పరిష్కారానికి ముందుకు రావడం లేదని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకువచ్చారు. కావున భజరంగ్ జ్యూట్ మిల్లు యాజమాన్యం మరియు కార్మిక సంఘాల మధ్య సంయుక్త సమావేశం నిర్వహించి, కార్మికులకు న్యాయం జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి కోరారు.

## నూతన మందిర ప్రతిష్ట కార్యక్రమం


**డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**

**శాంతి సందేశంతో నూతన మందిర ప్రతిష్ట**



నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13: నరసరావుపేట పట్టణంలోని టౌన్ చర్చిలో నిర్వహించిన నూతన మందిర ప్రతిష్ట ఆరాధనలు కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, నరసరావుపేట మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ, దేవాలయాలు, చర్చిలు, మసీదులు వంటి ఆధ్యాత్మిక కేంద్రాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, మానవ విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ప్రజలందరూ ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మొరబోయిన శ్రీనివాసరావు, మండల కన్వీనర్ తన్నీరు శ్రీనివాసరావు, ఆర్‌కే పెద్దిరెడ్డి, కందుల ఎజ్రా, కుక్కల పౌల్, చర్చి కమిటీ సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రతి శనివారం దాతల సహాయంతో మహా అన్న ప్రసాద కార్యక్రమం



పెన్ పవర్ కారంపూడి డిసెంబర్ 13:- - పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాం జనేయ స్వామి దేవాలయం వద్ద శ్రీ వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో ఈ వారం దాతలుగా శెట్టి శంకర్ బాబు ధర్మపత్ని లక్ష్మీ కుమారి, ఆతుకూరి మురళీకృష్ణ రావు ధర్మపత్ని విజయ కుమారి కుమార్తె గౌరీ సుమేధ, చిట్టి ప్రోలు. ప్రవీణ్ కుమార్ ధర్మపత్ని ధనలక్ష్మి శ్రీ వాసవి ఆర్య భవన్ మంగళగిరి, ఒక దాత సహాయంతో, కీర్తిశేషులు ఊటుకూరి వెంకటసుబ్బయ్య ధర్మపత్ని భ్రమరాంబ కుమారుడు సత్యనారాయణ ఈ దాతల సహాయంతో 300 మందికి అన్న ప్రసాద భోజనాలు సహకారం అందించారు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్న ప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, అన్న ప్రసాద మహిళ కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, సూరే గీత, చిన్ని అనంతలక్ష్మి, సూరే ధనలక్ష్మి, మద్దు హైమావతి, పల్లా పద్మ, చింతల శారద, ఆతుకూరి అంజిని, గుండా ప్రసన్న, నాళం ఆదిలక్ష్మి, తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు

## భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యసాధనలో ఆర్ఎస్ఎస్ విజయం సాధించింది.

**చిలకలూరిపేట హిందూ సమ్మేళనంలో మాజీమంత్రి ప్రత్తిపాటి.**




చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, డిసెంబర్ 13 : చిలకలూరిపేట : దేశ సమగ్రత..సార్వభౌమత్వ పరిరక్షణ, హిందూ సమాజ రక్షణకోసం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్.ఎస్.ఎస్) చేస్తున్న కృషి నిరుపమానమని, భారత్ ను విశ్వగురువుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యసాధనలో ఆర్.ఎస్.ఎస్ చాలావరకు విజయం సాధించిందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. శనివారం చిలకలూరిపేటలోని ఆర్.వీ.ఎస్.సీ.వీ.ఎస్ హైస్కూల్ మైదానంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో పాల్గొన్న ప్రత్తిపాటి.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీశ్రీ నిత్య విద్యానంద భారతిస్వామి, పూజ్యస్వామి శ్రీ యజ్ఞానంద, ప్రధాన వక్త శ్రీ భాగయ్య గారిని ఘనంగా సత్కరించిన అనంతరం సభను ఉద్దేశించి మాట్లాడారు .ప్రజాచైతన్యవ్యాప్తిలో ఆర్.ఎస్.ఎస్ అప్రతిహతంగా ముందుకు సాగడం సామాన్యం కాదుహిందూ సమాజాన్ని చైతన్యపరిచి, హిందూ ధర్మం.. సంస్కృతి గొప్పతనాన్ని భావితరాలకు అందించి, భారతావని కీర్తిప్రతిష్ఠలను విశ్వవ్యాప్తం చేయడానికి కంకణ బద్ధులైన ప్రతి ఒక్కరూ ఎప్పటికీ గౌరవనీయులు.. పూజ్యనీయులేననే సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలని ప్రత్తిపాటి సూచించారు. ఆర్.ఎస్.ఎస్ 100 సంవత్సరాల ప్రయాణంలో ఎన్నో ఒడిదొడుకులు, ఆటుపోట్లను ఎదుర్కొని, ప్రజా సేవతో పాటు.. ప్రజా చైతన్య వ్యాప్తిలో అప్రతిహతంగా ముందుకుసాగడం సామాన్య విషయం కాదన్నారు. మనిషిగా పుట్టిన ప్రతి ఒక్క రూ సమాజ హితం, పరుల సంతోషం కోసం పాటుపడాలనే ధర్మాన్ని ఆర్.ఎస్.ఎస్ బోధిస్తోందన్నారు. సంఘసభ్యులు దేశ సైనికులకు ఏమాత్రం తీసిపోరన్నారు. సమాజం కోసం ఆరాటపడి, ఆలోచించే వారిలో స్వార్థం తగ్గిపోయి.. దేశక్షేమం..హితం పెరుగుతాయన్నారు. కుటుంబవ్యవస్థకు పేరు ప్రఖ్యాతులు పొందిన భారతదేశం నేడు.. సాంకేతికత, మితిమీరిన స్వేచ్ఛ, ప్రతికూల ఆలోచనల వల్ల విచ్ఛిన్నమవుతోందని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాను పరిధి దాటి జీవితాల్లోకి ఆహ్వానించడమే అన్ని అనర్థాలకు కారణమనే సత్యాన్ని నేటి యువత గ్రహించా లన ప్రత్తిపాటి హితవు పలికారు. సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచన ఉంటేనే వ్యక్తులు, వ్యవస్థలు చిరకాలం మనుగడ సాగిస్తాయన్నారు. హిందూ సమాజ బలోపేతం.. సనాతన ధర్మ పరిరక్షణకు కృషి చేయడం అంటే మన కుటుంబం.. మన గ్రామం.. మన రాష్ట్రం.. మన దేశమనే భావనను ఆత్మశుద్ధితో ఆచరించడమే అని ప్రత్తిపాటి సూచించారు.

# భార్య, చిన్నారిని కాలువలోకి నెట్టిన భర్త

### ఫిర్యాదు మేరకు కేసు నమోదు నరసరావుపేట రూరల్ పోలీసులు దర్యాప్తు



పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు ఐపీఎస్. నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి డిసెంబర్ 13: పల్నాడు జిల్లా నరసరావుపేట పరిధిలో భార్యా బిడ్డను కాలువలోకి తోసిన ఉన్మాది మీద కంప్లైంట్ ఇచ్చిన ఉన్నవ ఎల్లమ్మ భర్త వెంకట్రావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన కందారపు శ్రీకాంత్ (వయసు 28, తండ్రి రాములు, కులం %-% రజక)పై నరసరావుపేట రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫిర్యాదు వివరాల ప్రకారం, కందారపు శ్రీకాంత్‌కు కొత్తపల్లి గ్రామానికి చెందిన త్రివేణితో రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కుమారుడు ఉన్నాడు. శ్రీకాంత్ నరసరావుపేటలోని తేజ నర్సింగ్ హోమ్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా పని చేస్తూ, రెండు రోజులకోసారి మాత్రమే ఇంటికి వచ్చేవాడని తెలిపారు. ఇంటికి అరుదుగా రావడంపై భార్య త్రివేణి ప్రశ్నించగా, నా ఇష్టం వచ్చినట్లు చేస్తా, ఎక్కువ మాట్లాడితే నిన్ను నీ కొడుకుని చంపేసి రెండో పెళ్లి చేసుకుంటా అంటూ బెదిరించడమే కాకుండా, ఇష్టం వచ్చినట్లు తిట్టి, కొట్టేవాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పెద్దల సమక్షంలో చర్చ జరిపినప్పటికీ, శ్రీకాంత్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదని తెలిపారు. ఈ నెల డిసెంబర్ 5, 2025న తన కుమారుడికి ఆరోగ్యం బాగోలేదని చెప్పి త్రివేణి, చిన్నారిని నరసరావుపేటకు తీసుకువచ్చిన శ్రీకాంత్, తన మేనమామ మక్కెన శివ ఇంట్లో ఉంచినట్లు సమాచారం. అదే రోజు మార్గమధ్యంలో భార్యతో ఘర్షణకు దిగిన శ్రీకాంత్, ఈ రోజు ఎలాగైనా నిన్ను నీ కొడుకుని చంపేస్తా అని తీవ్రంగా బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం అదే రోజు రాత్రి సుమారు 11 గంటల సమయంలో, భార్య, చిన్నారిని ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని కొత్తపల్లి గ్రామానికి బయలుదేరాడు. మార్గమధ్యంలో రావిపాడు గ్రామం సమీపంలోని పాలపాడు పెద్ద కాలువ వద్ద, గార్లపాడు రోడ్డులో కాలువ కట్ట దగ్గర భార్యాభర్తల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ ఘర్షణను గమనించిన స్థానికులు వారిని ఆపి, గొడవ మానుకుని వెళ్లిపోవాలని చెప్పినప్పటికీ, శ్రీకాంత్ ఎవరి మాటలు లెక్కచేయకుండా భార్య త్రివేణి మరియు చిన్నారిని ఉద్దేశపూర్వకంగా కాలువలోకి నెట్టినట్లు ఫిర్యాదులో ఆరోపించారు.
ఈ ఘటనలో త్రివేణి ఊపిరాడక మృతి చెందినట్లు సమాచారం. కాగా, చిన్నారి ఆచూకీ ఇప్పటివరకు తెలియరాలేదని పోలీసులు తెలిపారు. ఈ కేసులో కీలక పరిణామంగా, డిసెంబర్ 13, 2025 (శనివారం) నాడు నిందితుడు కందారపు శ్రీకాంత్, రొంపిచర్ల మండలం కొత్తపల్లి గ్రామ వీఆర్వో తలారి కిరణ్ బాబు ఎదుట నేరం ఒప్పుకున్నట్లు సమాచారం. అనంతరం వీఆర్వో నిందితుడి వాంగ్మూలం నమోదు చేసి, అతడిని నరసరావుపేట రూరల్ పోలీసులకు అప్పగించినట్లు తెలిపారు. ఈ ఘటనపై పల్నాడు జిల్లా ఎస్పీ బి. కృష్ణారావు, ఐపీఎస్, నరసరావుపేట డీఎస్పీ ఎం. హనుమంతరావు, నరసరావుపేట రూరల్ సీఐ మరియు ఎస్ఐ ఎం.వి. సుబ్బారావు పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు వెల్లడించారు. చిన్నారి ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు తెలిపారు

## రాజధాని రైతుల సమస్యలపై త్రీ మెన్ కమిటీ విస్తృత సమావేశం

గుంటూరు, పెన్ పవర్, డిసెంబర్ 13:అమరావతి రాజధాని పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అమరావతి 3 మెన్ కమిటీ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించినట్లు కేంద్ర మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించారుఅమరావతి రైతుల సమస్యలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో 3 మెన్ కమిటీ ద్వారా పరిష్కరిస్తుంది. జనరల్ ఇష్యూస్, మేజర్ ఇష్యూస్‌గా సమస్యలను విభజించి ఒక్కొక్క అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తున్నాము. మందడం గ్రామంలో రోడ్ అలైన్‌మెంట్‌కు సంబంధించి రెండు ప్రత్యామ్నాయాలను పరిశీలించాము. రైతుల అభిప్రాయాలు, ఎమ్మెల్యే సూచనల మేరకుఆప్షన్%-%1ను తుది నిర్ణయంగా ఎంపిక చేసాం. ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించిన మొత్తం 47 కేసులు పరిశీలనలో ఉండగా, వాటిలో దాదాపు అన్నీ పరిష్కార దశకు చేరాయి. మిగిలిన కొద్ది కేసులు కూడా వచ్చే వారం లోపు పూర్తవుతాయి. అమరావతి రాజధాని అవసరాల దృష్ట్యా సుమారు 2500 ఎకరాల ల్యాండ్ అక్విజిషన్ను దశలవారీగా చేపడుతున్నాం. ల్యాండ్ పూలింగ్ ప్లాట్ల రిజిస్ట్రేషన్‌పై పూర్తి వివరాలు వెల్లడిస్తూ %-% మొత్తం 69,421 ప్లాట్లలో 61,793 ప్లాట్లు ఇప్పటికే రిజిస్ట్రేషన్ అయ్యాయని, మిగిలిన 7,628 ప్లాట్ల సమస్యలను కూడా త్వరితగతిన పరిష్కరిస్తాం.
లంకా ల్యాండ్స్‌కు సంబంధించి గతంలో ఉన్న న్యాయపరమైన సంక్లిష్టతలను అధిగమించి రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం చేసాము.
జరీబ్ ల్యాండ్స్ సమస్యపై సుమారు 180 ఎకరాల భూమిపై సాయిల్ టెస్టింగ్, వాటర్ లెవెల్ స్టడీ నిర్వహించేందుకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశామని, రెండు వారాల్లో నివేదిక అందుతుంది. గ్రామ కంఠాల విషయంలో 10 సెంట్లకు పైగా ఉన్న భూములపై సమగ్ర వెరిఫికేషన్ చేపడుతున్నామని, మొత్తం అంచనా 1600 ఎకరాలు ఉంటాయి. రోడ్ హిట్ ల్యాండ్స్, టీడీర్ బాండ్స్, కాంపెన్సేషన్ అంశాలపై రైతులకు నష్టం కలగకుండా న్యాయబద్ధమైన నిర్ణయాలు తీసుకుంటాం.
రైతుల విశ్వాసం, న్యాయం, పారదర్శకతే ప్రభుత్వ విధానమని, అదే





స్ఫూర్తితో అమరావతి అభివృద్ధి కొనసాగుతుంది. అమరావతి రాజధానిలో సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి నారాయణ తెలిపారు. అమరావతి పరిధిలోని 26 గ్రామాలకు సంబంధించిన అభివృద్ధి పనుల డీపీర్ లు సిద్ధం చేస్తున్నామని, వాటిలో 12 డీపీర్ లు పూర్తయ్యాయని, మిగిలినవి కూడా త్వరలో పూర్తి చేస్తాం. 18 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి ప్రభుత్వం ఆమోదం తెలిపిందని, వీటి కోసం మొత్తం ?22.6 కోట్లు కేటాయించాం. లంకా ల్యాండ్స్ విషయంలో కోర్టు కేసులు ఉన్నప్పటికీ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రిస్క్ తీసుకొని రిజిస్ట్రేషన్లు ప్రారంభించింది. మంగళగిరి%-%తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తామని, కాంట్రాక్టర్ల పనితీరును కఠినంగా పర్యవేక్షిస్తాం.
రోడ్ హిట్స్, కాంపెన్సేషన్, టీడీర్ బాండ్స్ అంశాలపై మూడు నెలల లోపు స్పష్టమైన పరిష్కారం అందిస్తాం. అమరావతి అభివృద్ధిలో కేంద్ర%-%రాష్ట్ర సమన్వయం కీలకమని, అందుకు కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారం ఎప్పటికీ ఉంటుంది.
అమరావతి ప్రాంత రైతులతో నిరంతర సంభాషణ కొనసాగిస్తూనే సమస్యలను పరిష్కరిస్తున్నామని, ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాంగ్రామ కంఠాలు, జరీబ్ / నాన్-జరీబ్ ల్యాండ్స్, రోడ్ హిట్ భూముల విషయంలో రైతుల్లో ఉన్న భయాలు, సందేహాలను తొలగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ల్యాండ్ అక్విజిషన్ ప్లాట్లపై నిర్వహించిన టెలిఫోన్ సర్వే వివరాలను వెల్లడిస్తూ %-% సుమారు 69% రైతులు వేచి చూడటానికి సిద్ధంగా ఉన్నారని, 9% రైతులు ఆల్టర్నేట్ ప్లాట్ కోరారని, మిగిలిన వారు నిర్ణయానికి కొంత సమయం కోరుతున్నారు.
గత ప్రభుత్వం తొలగించిన ల్యాండ్‌లెస్ పూర్ పెన్షన్లను పునరుద్ధరించామని, కొత్తగా సుమారు 3000 మందికి పెన్షన్ అందించేలా చర్యలు తీసుకున్నాం. హెల్త్ కార్డ్స్ విషయంలో 18,000 కొత్త సభ్యులను చేర్చడంతో పాటు 2000 కొత్త కార్డులు జారీ చేసాం. గ్రామాల్లో కమ్యూనిటీ హాల్స్, రోడ్లు, డ్రైనేజీ, శానిటేషన్ వంటి మౌలిక వసతులు రైతుల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తాం

## గిరిజన గురుకుల హాస్టల్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ:



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 1బాపట్ల మండలం స్టువర్టుపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాలని ఆకస్మికంగా తనిఖీ చేసి పిల్లలకు మెను ప్రకారం పెడుతున్నారా అని నేరుగా పిల్లలను అడిగి తెలుసుకున్న బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని ఎమ్మెల్యే ధారి దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులురోజూ కోడి గుడ్డు పెట్టడం లేదని, ఇప్పటివరకు స్వీట్ అసలు పెట్టలేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థులు చాలీచాలకుండా భోజనం పెడుతున్నారని వాపోయిన విద్యార్థుల ప్రిన్సిపల్ సోమయ్య పై మండిపడిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చిన్నపిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేసినా పట్టించుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాపట్ల ఎమ్మెల్యే ఈ సందర్భంగా బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మీడియాతో మాట్లాడుతూ ప్రిన్సిపాల్ సోమయ్య పై కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు నాణ్యమైన ఆహారం విద్యార్థులకు అందించడంలో ఉద్యోగులు విఫలమయ్యారని విచారం వ్యక్తం చేశారు చిన్న పిల్లలకు స్నాక్స్, స్వీట్, రాగి లడ్డు అసలు పెట్టడంలేదని, మిగిలిన ఆహారం చాలీచాలకుండా పెడుతున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం దృష్టికి తీసికెళతానన్నారు.

**ఒక్కరోజే ధాన్యం కొనుగోళ్లలో**

## రికార్డు సృష్టించిన కూటమి సర్కార్



పెన్ పవర్ బ్యూరో బాపట్ల డిసెంబర్ 1వైసీపీ హయాంలో పెండింగ్‌లో పెట్టిన రూ.1,674 కోట్ల బకాయిలు పూర్తిగా చెల్లింపదేశంలోనే పండ్లు, చేపల ఉత్పత్తిలోనూ ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంఅన్నదాత సుఖీభవ' పథకం కింద రెండు విడతలుగా రూ.6,310 కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేసి, ఆర్థిక భరోసా కల్పించాంటీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, పర్చూరు నియోజకవర్గం గత ఐదేళ్లలో వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి రైతును దగా చేసాడు.. ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు సృష్టించి వైసీపీ దళారులదే రాజ్యం అన్నట్లుగా వ్యవస్థలను తలకిందులు చేశాడు. అక్రమాలకు, దోపిడీలకు అండగా నిలబడి రైతును కుంగదీశాడు జగన్ రెడ్డి. కాని కూటమి ప్రభుత్వంలో అలాంటి ఇబ్బందులు రైతులకు కలుగకుండా దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకు ముందస్తు ప్రణాళికలతో ధాన్యం కొనుగోళ్లను సమర్థవంతంగా నిర్వహిస్తున్నాం. 2025%-%26 ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుంచి 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని, రూ.12,200 కోట్ల విలువతో కొనుగోలు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. అలాగే ధాన్యం అమ్మదలిచిన రైతులు 73373-59375 నెంబర్‌కు "హాయ్" అని సందేశం పంపగానే, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత వాయిస్ మార్గదర్శకం ద్వారా సేవలపై పూర్తి సమాచారం అందేలా ప్రభుత్వం సౌకర్యం కల్పించ ఒక్కరోజే 1.46 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రికార్డు సృష్టించింది. ఇప్పటివరకు 3.24 లక్షల మంది రైతుల నుంచి 20.64 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ చేసి రూ.4,609 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసాం. ధాన్యం అమ్మిన రైతులకు 24 గంటల్లోనే నగదు జమయ్యే విధానాన్ని అమలు చేస్తున్నాజగన్ రెడ్డి హయాంలో ధాన్యంకొనుగోళ్లలో తిప్పలువైసీపీ పాలనలో రైతులను ఇబ్బందులకు గురిచేసి, ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేయడంతో ఏమి చేయలేని నిస్సాహయస్థితిలో ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 2023 - 24 ఖరీఫ్, రబీ రెండూ కలిపి కేవలం 43 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసి, రైతు వెన్ను విరిచాడు. రైతు ధాన్యం అమ్మి మూడు నెలలు చెప్పులరిగేలా తిరిగినా డబ్బు ఇవ్వని జగన్ రెడ్డి, ఫేక్ అకౌంట్లు సృష్టించి రూ. 52వేల కోట్లు పైగా దోచుకున్న రైతు దగాకోరు. తడిచిన గింజ కొంటానని ఉత్తుత్తి కబుర్లు చెప్పి, రైతులను రోడ్డున పడేసిన కఠినాత్ముడు. రూ.1,674 కోట్లకు పైగా బకాయిలు చెల్లించకుండా ఎగ్గొట్టాడు. వైసీపీ పాలనలో రైతు ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ దేశంలో మూడో స్థానానికి చేరిందని, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండవ స్థానంలో నిలిచిందని మానవ హక్కుల సంఘాలు, రైతు స్వరాజ్య వేదిక నివేదికల ప్రకారం ధృవీకరించాయి.. గత ఐదేళ్లలో 2552 మంది రైతులు ప్రాణాలు తీసుకున్నారు, అంటే సంవత్సరానికి సగటుగా 400 మంది. గత ఐదేళ్ల పాలనలో రైతుల ఆర్థిక పరిస్థితిని పూర్తిగా దెబ్బతీసి వంచిన రైతు ద్రోహి జగన్ రెడి2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక..చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2024%-%25 ఖరీఫ్, రబీ సీజన్లలో కూటమి ప్రభుత్వం రైతుల కోసం రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు చేసాం. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో మొత్తం 55.79 లక్షల టన్నుల ధాన్యాన్ని, రూ.13 వేల కోట్ల విలువతో, రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసాం. జగన్ రెడ్డి హయాంలో ఎదురైన అవస్థలు, ఆలస్యాలకు తావులేకుండా సకాలంలో చెల్లింపులు జరిపి రైతులకు భరోసా కల్పించాం. అంతేకాదు ధాన్యం కొనుగోలు వ్యవస్థతో పాటు రైతులకు 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా రెండు విడతలుగా ఇప్పటి వరకు 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసి ఆదాయ భద్రతను బలోపేతం చేసింది. జగన్ రెడ్డి హయాంలోని వైఫల్యాలకు, దగాలకు పూర్తి భిన్నంగా.. ధాన్యం కొనుగోళ్లలో చూపిన ఈ పారదర్శకత, వేగమే ఆఫ్ ఇండియా విడుదల చేసిన 2024%-%25 గణాంకాల ప్రకారం, మొదటి స్థానంలో నిలిచింది. పండ్లతోటల సాగులో 8.07 లక్షల హెక్టార్లతో దేశంలో రెండోస్థానాన్ని సాధించింది.

పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు

శ్రీ పొట్టి శ్రీరాములు

తిరుపతి । నెల్లూరు । చిత్తూరు


# మలుపులు తిరుగుతున్న నెల్లూరు రాజకీయం



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 13.తాజాగా 42 వార్డు వైఎస్సార్ సీపీ కార్పొరేటర్ కరీముల్లా టీడీపీ లోకి చేరికటీడీపే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి నారాయణ కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అజీజ్ఈ నెల 18 న మేయర్ పై అవిశ్వాసం నేపద్యంలో రసకందాయం గా మారిన సింహపురి రాజకీయషేక్ కరీ ముల్లా,42 వ డివిజన్ కార్పొరేటర్‌లి నుంచి టీడీపీ లో చేరిన కరీములమమ్మల్ని ఎన్నుకున్న ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే అధికార పార్టీ సహకారం కాఎప్రభుత్వం మారిన తరవాత అభి వృద్ధి కొనసాగించలేక పోయాను నారాయణ గారి నేత ృత్వంలో పనిచేయాలనే టీడీపీ లో చేంమంత్రి నారాయణ గారు నెల్లూరు లో చేస్తున్న అభివృద్ధి చూసి టీడీపీ లో చేరాను

# ఘనంగా శ్రీ కాళహస్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకారం

శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,డిసెంబర్ 13 :శ్రీకాళహస్తి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణస్వీకార కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా రైతుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా చేనేత %డ% జౌళి శాఖ మంత్రి సంజీ వరెడ్డి సవిత,మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా పట్టణం లోని నాలుగు మాఢ విధులలో భారీ ర్యాలి నిర్వహించారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన సభవేదిక పై మార్కెట్ కమిటీ సెక్రటరీ మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడు చే అతిథుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. పలువురు నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ చెంచయ్య నాయుడుకు అభినందనలు తెలియజేస్తూ శాలువాలతో సత్కరించారు. అనంతరం చేనేతజౌళి శాఖ మంత్రి, మం త్రి, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ మంత్రి సంజీవరెడ్డి సవిత మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చల్లని ఆశీర్వాదంతో భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ అత్యంత ప్రతిష్టాత్మక రాష్ట్రంగా అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా సూపర్ సిక్స్ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తు ప్రజలకు సంక్షేమ పథకాలను అందజేస్తున్న ఘనత కూటమి ప్రభు త్వానికే దక్కుతుందని తెలియజేశారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా నేడు శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని చెంచయ్య నాయుడుకు ఇచ్చిన ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి ఆమె ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు. నరసింహ యాదవ్, ఎమ్మెల్యేలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, పులివర్తి నాని,డాక్టర్. కలికిరి. మురళి మొహన్,శ్యాప్ చైర్మన్ రవినాయుడు, తుడా చైర్మెన్ డాలర్ దివాకర్ రెడ్డి,భాజాపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్,పట్టణ అధ్యక్షుడు జి. విజయకుమార్ మరియు మండల పార్టీ అధ్యక్షులు రావిళ్ల మునిరాజా నాయుడు, పేరం నాగరాజ నాయుడు, అక్షింతల క ృష? యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కష్టాలు, కన్నీళ్లలో రైతు మరి కాపాడేదెవరో....

## ఈ అక్రమ ఎరువుల దుకాణాల వ్యాపారస్తుల నుండి ఆదుకునే నాధుడు ఎవరో...



నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:రైతు కష్టపడితే గాని పట్టేడు అన్నం దొరకదు అనేది జగమెరిగిన జనం ఎరిగిన సత్యం ఇలాంటి పరిస్థితుల్లో వ్యవసాయమే ఆధారంగా కష్టపడి పంటలు పండించుకుంటూ ఎవ్వరిని మోసం చేసి గాని దగా చేసి గాని బ్రతకలేని ఒకే ఒక శ్రమజీవి రైతు మాత్రమే! ఇలాంటి రైతన్న అన్ని విధాల కొంతమంది దగా కోర్లువల్ల మోసపోతూ ప్రక ృతి విపత్తుల వల్ల నష్టపోతు అన్ని విధాల వెన్ను విరిగి దిక్కు తోచని స్థితిలో అమాయకంగా చిరునవ్వుతో తన బాధల్ని గళం విప్పి ఎవరికి చెప్పుకోలేక జీవనం సాగిస్తున్న ఏకైక వ్యక్తి రైతు ఒకటి మాత్రమే ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ కొత్త కొత్త టెక్నాలజీలు వస్తున్నాయి గాని రైతు నష్టాన్ని గాని అతను మోసపోతున్న విధానాని అధికారులు,ప్రభుత్వం గానీ కళ్ల అప్పగిచి శోధ్యం చూసుతు సానుభూతి ప్రకటిసుతున్నారే తప్ప ఆ రైతులకు లాభాలు పట్టించే పరిస్థితిని ఇప్పటికి తీసుకోలేకపోతున్నారు. ఈ అక్రమ వ్యాపారస్తులను ఒడిసిపట్టలేకపోతున్నారు.వివరాల్లోకెళ్తే నియోజకవర్గంలో అనేక మంది రైతులు వరి, వేరుశనగ, మిరప అనేక రకాల పంటలు పండిస్తున్నారు. దుక్కి దున్ని వ్యవసాయాన్ని ప్రారంభించినప్పటి నుంచి విత్తనాలు నాణ్యత లేకపోవడం, అనేక విధాలుగా ఇబ్బందులు పడి పంట సాగించినప్పటికీ ముఖ్యంగా ఎరువుల దుకాణాల వద్ద రైతులు మోసపోతున్నారు. దుకాణాలు వద్ద ఎరువుల ధరల పట్టికలు పెట్టినప్పటికీ అందులో ప్రభుత్వం నిర?యించిన ధరలు కాకుండా అధిక ధరలను వసులు చేస్తున్నారు. ముఖ్యంగా రైతు వేసిన పంటకు తెగులు వచ్చినప్పుడు వాడే పిచికారి మందులను ఎరువుల దుకాణాల వ్యాపారస్తులు అనేక రకాలుగా మోసం చేస్తున్నారు. ఒక ఎకరంకు స్ప్రే చేయాలంటే కనీసం 1000 రూపాయల నుండి 1500 దాకా అవుతుందని రైతు వాపోతున్నాడు. దుకాణదారులు ఆయా కంపెనీల డిస్ట్రిబ్యూటర్లు రైతులను మభ్యపెట్టి అప్పు ఇస్తామని ఏరా చూపి మందులను అప్పు ఇచ్చి వడ్డీలకు వడ్డీ వేసుత్తు రైతులు మేడలు విరుస్తున్నారు. రైతు ఎటు దిక్కు తోచని స్థితిలో ఆ ఎరువుల దుకాణాలు, వ్యాపారస్తులు వద్ద అప్పులు తెచ్చుకొని పంట కోసిన తర్వాత అధిక వడ్డీలు వేసి రైతును అన్ని విధాల ఎరువుల, దుకాణాల వ్యాపారస్తులు గుంజుకు తింటున్నారు. కానీ రైతు ప్రశ్నించే ధైర్యం లేక ఈ బాధలను ఎవరికీ చెప్పుకోలేక నలిగిపోతున్నారు. ప్రభుత్వమైన సంబంధిత అధికారులైన ఆ దుకాణాల యజమానులు వైపు కన్నెత్తి చూసిన దకలల్లు నియోజకవర్గాల్లో ఎక్కడా లేవు ఒక నియోజకవర్గంలోనే కాదు రాష్ట్రం మొత్తం మీద రైతన్న ఆవేదనను అధికారులు ఆ దుకాణాలలో ధరల పట్టికలను, ధరల సంబంధిత రికార్డులను రైతు అప్పు తీసుకునే రికార్డులను వ్యవసాయ సీజన్ సమయాలలో దుకాణాలు వైపు వెళ్లి పరిశీలిస్తే రైతు నష్టపోకుండా ఉంటారని అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం, అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం... రైతు చిక్కుకుంటున్న ఈ ఎరువుల దుకాణాల ఇతి బాధల నుండి ఏ విధంగా అధికారులు కాపాడతారో కూడా వేచి చూద్దాం

## హిందీ పరీక్షలలో ఆక్స్ఫర్డ్ విద్యార్థుల విజయ ప్రభంజనం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ , డిసెంబర్ 13 :ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచార సభ హైదరాబాదు వారు నిర్వహించు హిందీ పరీక్షలలో ఆక్స్ఫర్డ్ విద్యార్థులు 40 మంది పాల్గొనగా అందులో నాగరిబోద్ పరీక్షలో సిహెచ్ నితీష్ 93 మార్కులతో జిల్లాలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర?త సాధించాడు. 27 మందికి 80 పైన మార్కులు రాగా మిగతావారు ప్రథమ శ్రేణిలో ఉత్తీర?త సాధించినట్లు శ్రీకాళహస్తి హిందీ కేంద్ర వ్యవస్థాపకులు టి. మల్లికార్జున నాయుడు ఒక ప్రకటనలో తెలియజేశారువిద్యార్థులను కరెస్పాండంట్ చెవిరెడ్డి మధుసూధన్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ఎస్.కే పర్వీన్ మరియు డి.యువశ్రీ, అభినందించారు.

## కావలిలో మౌలిక సదుపాయాలకి కొత్త ఊపిరి

## --రూ.35 కోట్ల భారీ నిధులతో మెరిసిపోతున్నా రోడ్లు



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 13 కావలి పట్టణ అభివ ృద్ధి దిశగా మరో ఘనమైన అడుగు పడింది. కలికి యానాదిరెడ్డి విగ్రహం నుండి బ ృందావనం కాలనీ వరకు డ్రైన్ టు డ్రైన్ సీసీ పవర్ బ్లాక్స్, అలాగే బ ృందావనం కాలనీ నుండి ముసునూరు బైపాస్ వరకు 6 లైన్ తారు రోడ్డు నిర్మాణానికి మొత్తం రూ.35 కోట్ల నిధులు మంజూరు కావడం స్థానికుల్లో సంబరాలను రేపింది.ఈ అభివ ృద్ధి పనుల కోసం పునరావాసం, ఫ్లడ్ డ్రెయిన్, మరియు విద్యుత్ సదుపాయాలు కూడ చేర్చబడినట్లు సమాచారం. నగరానికి కొత్త రూపు ఇవ్వబోయే ఈ ప్రాజెక్టులను సాధించడంలో కీలకపాత్ర పోషించిన మాజీ మంత్రి దగ్గుమాటి క ృషా?రెడ్డి పై ప్రజల్లో అభినందనల వర్షం కురుస్తోంఈ సందర్భగా అవశ్య చారిటీస్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు టిడిపి యువ నేత చేవూరి జగజ్జీవన్ మాట్లాడుతూ“కావలి ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్ అభివ ృద్ధి కల నిజమైంది. దగ్గుమాటి క ృషా?రెడ్డి క ృషితో రూ.35 కోట్ల నిధులు మంజూరు అవడం మహత్తర విజయం. ఈ ప్రాజెక్టులు పూర్తవుతే కావలి నగర ద ృశ్యం మారిపోతుంది.”ప్రస్తుతం పనుల టెండర్ ప్రాసెస్ ప్రారంభమవ్వగా, త్వరలోనే గ్రౌండ్ వర్క్ మొదలుకానుంది. ఈ ప్రాజెక్టులు పూర్తయ్యాక, ప్రధాన రహదారి ఒత్తిడి తగ్గి, నగర ట్రాఫిక్ సాఫీగా గమనించనుంది.అభివ ృద్ధి అంచెలంచెలుగా రూపం దాలుస్తుండగా, కావలి కొత్త అందాన్ని సాక్షిగా చూడటానికి ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు

## జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఆనం అరుణమ్మ



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 13.ఫ అధ్యక్షతన ప్రారం భమైన జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశ సమావేశానికి హాజరైన కావలి, సూళ్లూరుపేట శాసనసభ్యులు డి. వి. కృష్ణారెడ్డి, నెలవల విజయహాజరైన జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో శ్రీధర్ రెడ్డి, జిల్లాస్థాయి అధికారులు, జడ్పీటీసీ, ఎంపీపీ సభ్యు జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వ తరగతి విద్యార్థులకు ఉచితంగా అందించే విజయదీపిక స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించిన జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, అధికారులు, ప్రజాప్రతినిధుసమావేశంలో వ్యవసాయంపై సుదీరం గా కొనసాగిన చర్చ, ప్రారంభమైన జలవనరుల శాఖల పై సమీక్ష

## మంత్రి సవితమ్మకు ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ ,13 :నేషనల్ హ్యాండీక్రాఫ్ట్ వీక్ 2025 లో భాగంగా శ్రీకాళహస్తి లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి సవితమ్మ , మంత్రి కి స్వాగతం పలికిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ,ఊరందూరు లో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మంత్రివర్యులు ను కలంకారీ శాలువతో సన్మానించిన బొజ్జల బ ృందమ్మ విశ్వబ్రాహ్మన్లకు పనిముట్లను అందించిన మంత్రి వర్యులు.

# పేద విద్యార్థులకు వైద్య విద్యను దూరం చేయొద్దు

## పి పి పి విధానాన్ని విరమించుకోవాలి కన్వీనర్ రఘు

బోగోలు పెన్ పవర్ డిసెంబర్ 13 పేద విద్యార్థులకు మరియు పేదలకు వైద్యం మరియు వైద్య విద్యను అందించేందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఒక వైద్య కళాశాల ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్రంలో 17 వైద్య కళాశాల నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందని ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఈ వైద్య కళాశాలలను పి పి పి విధానంతో పేదలకు అన్యాయం జరిగేలా చేస్తున్నదని బోగోలు మండల వైకాపా కన్వీనర్ మద్ది బోయిన వీర రఘు అన్నారు శనివారం మండల కేంద్రమైన బోగోలు వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పేదలకు సరైన వైద్యం మరియు వైద్య విద్య అందించాలన్న లక్ష్యంతో వైద్య కళాశాలలను నిర్మాణం చేపట్టడం జరిగిందని వాటిలో ఐదు కళాశాలలో నిర్మాణం పూర్తయి ప్రారంభించడం జరిగిందని మరో ఏడు ప్రారంభ దశకు చేరుకున్నాయని మరి కొన్ని కళాశాలలు వివిధ నిర్మాణ దశలో ఉండగా ఈ కూటమి ప్రభుత్వం ఈ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలనుకోవడం తద్వారా తన ద్వారా తన వారికి ఈ వైద్య కళాశాలలో అప్పనంగా అప్పగించాలని చూడడం దుర్మార్గమని దీనిని నిరసిస్తూ ప్రజాభిప్రాయం కొరకు కోటి సంతకాల కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమానికి అన్ని ప్రాంతాల నుండి ప్రజలు పార్టీలకతీతంగా స్వఛ్ఛందంగా పాల్గొన్నారు ప్రజల అభిప్రాయాన్ని గౌరవిస్తూ పి పి పి విధానాన్ని విరమించుకోవాలని




అన్నారు రాష్ట్రంలోని అన్ని వైద్య కళాశాలలను ప్రభుత్వమే నిర్వాహణ బాధ్యతను చేపట్టాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేకల శ్రీనివాసులు ఎంపీటీసీ సభ్యులు ఏకే సుందర్ రాజ్ తుమ్మల రమణయ్య నాయుడు వెంకయ్య శ్రీనివాసులు ఆవుల సాల్మన్ కళ్యాణ్ సుధాకర్ మిట్ట పిచ్చయ్య పలువురు మండల వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నా

# బుచ్చి. చైర్ పర్సన్ మోర్ల సుప్రజా మురళి

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ డిసెంబర్ 13. బుచ్చి.మున్సిపాలిటీ లోని 18 వ వార్డు మంగళ కట్ట ఏరియాలో స్మశాన వాటికలో చెత్త ఎక్కువగా ఉందని అక్కడ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మున్సిపల్ చైర్పర్సన్ శ్ర మోర్ల సుప్రజ మురళి ద ృష్టికి తెలియజేయగా, చైర్ పర్సన్ వెంటనే స్పందించి మున్సిపల్ కమిషనర్ సహకారంతో పారిశుద్ధ్య కార్మికుల చేత ఆ చెత్త మొత్తాన్ని ఎత్తించడం జరిగింది... ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఈ మంగళ కట్ట ఏరియాకి రోజు మార్చి రోజు మున్సిపాలిటీ ట్రాక్టర్ వస్తుందని, ఇక్కడ ఉండే ప్రజలంతా కూడా పొద్దున్నే మున్సిపల్ టాక్టర్లు వచ్చే సమయానికి అందరూ కూడా పనులకు వెళ్తారని,

మధ్యాహ్నం కూడా ట్రాక్టర్ వచ్చే సమయానికి ఎవరు కూడా లేకపోవడంతో ఇళ్లలోని ఆ చెత్తనంతా కూడా ఆ స్మశాన వాటికలో వేస్తున్నారని, అక్కడ నివసించే ప్రజలు నాకు చెప్పడం జరిగిందని, అలాగే వీధిలైట్లు అన్నీ కూడా చెక్ చేయడం జరిగిందని, వీధి లైట్లు అన్ని కూడా వెలుగుతున్నాయని, చైర్పర్సన్ తెలియజేశారు.... దయచేసి ఎవరూ కూడా ఆ స్మశాన వాటికలో చెత్త వేయకూడదని, మున్సిపల్ టాక్టర్లు వచ్చే సమయానికి మీ చెత్త అంతా కూడా మున్సిపాలిటీ ట్రాక్టర్లో వేయాలని, చైర్పర్సన్ అక్కడి ప్రజలను చెప్పడం జరిగింది... ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు వైస్ చైర్మన్ ఎరటపల్లి వెంకట శివకుమార్ రెడ్డి పాల్గొన్నారు.....





## జాతీయ లోక్ అదాలత్ నందు భారీగా కేసులు పరిష్కారం.

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 13,జాతీయ లోక్ అదాలత్ నందు భారీగా కేసులు పరిస్కార మయ్యాయని పలమనేరు న్యాయ మూర్తి వావిలి ఆదినారాయణ అన్నారు.శనివారంభారత దేశవ్యాప్తంగా జరుగుతున్న జాతీయ లోక్ ఆదాలత్ కక్షిదారులకు మంచి సువర? అవకాశమని అన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్ ఇరువర్గాల కక్షిదారులు రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవడానికి సుప్రీంకోర్టు నిర?యించిందని అన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్ నందు ఇద్దరు పార్టీలు సమానంగా గెలుపొందినట్లు అవార్డును పొందవచ్చునన్నారు.ఈ అవార్డు కాపీలు సుప్రీంకోర్టు జడ్జిమెంట్ తో సమానమని,కావున ఇరువర్గ పార్టీలు రాజీమార్గమే,రాజీమార్గంగా ఎన్నుకొని కోర్టు నందు పెండింగ్లో ఉన్న కేసులను పరిష్కరించుకోవాలన్నారు.ఈ జాతీయ లోక్ అదాలత్ నందు మొత్తం 1244కేసులు పరిష్కరించబడ్డాయని, ఇందులో సివిల్ కేసులు 16,క్రిమినల్ కేసులు1209 మరియు బ్యాంక్ రికవరీ కేసులు 19,ఈ కేసుల రికవరీ మొత్తం రూ.1 కోటి 22 లక్షల 43 వేల 233 రూపాయలన్నారు.ఈ సమావేశంలో జూనియర్ సివిల్ న్యాయమూర్తి



యం.లిఖిత,అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యల్. భాస్కర్, సీనియర్ మరియు న్యాయవాదులు, బ్యాంకు మేనేజర్లు, పోలీస్ ఆఫీసర్లు,కోర్టు సిబ్బంది మరియు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్లు చేరువయ్యే తరుణం



నెల్లూరు: టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. సిబిల్ స్కోరు బాగోలేక బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఇది వరకు నిరాకరించగా... ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసివ్వడంలో జాప్యం జరిగింది. తాజాగా ప్రభుత్వం.. అధికారుల చొరవతో కొన్ని ప్రైవేటు బ్యాంకులు ముందుకురావడంతో.. అడ్డంకులు తొలగాయిఉద్దేశపూర్వకంగా..నెల్లూరు నగరంతో పాటు కందుకూరు, కావలి, ఆత్మకూరు పట్టణ ప్రాంతాల్లో 2016లో టిడ్కో గృహ నిర్మాణాలు మొదలవ్వగా- 2018 నాటికే పనులు పూర్త య్యాయి. అప్పటి తెదేపా ప్రభుత్వం తాత్కాలికంగా లబ్ధిదారులతో గ ృహ ప్రవేశాలు కూడా చేపట్టింది. రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పైప్ లైన్లు, ఇతర పనులు పెండింగ్లో ఉండటంతో ప్రజలు ఇళ్లలో చేర లేదు. 2019లో వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్ల అప్పగింతను ఉద్దేశపూర్వకంగానే అడ్డుకుంది. అయిదేళ్ల పాటు అదిగో ఇదిగో అంటూ హడావుడి చేసి.. 2024 ఎన్నికల సమ యంలో ఉచిత రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొదలు పెట్టింది. బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంతో.. 1300 మందికి అప్పగింతలో జాప్యం జరిగింది. 1300 మందికి..రుణాలు అందని లబ్ధిదారుల్లో 56 మంది మ ృతి చెందగా... 49 మంది చిరునామాలు తెలియలేదు. సిబిల్ స్కోరు బాగోలేకపోవడం.. వయసు 50 ఏళ్లకు పైబడటం.. మగ పిల్లలు లేని కారణంతో 700 మందికి నిరాకరించారు. ఇప్పుడు మెప్మా ఆధ్వర్యంలో ఈజీ హోమ్‌లోన్ పథకంలో భాగంగా సిబిల్ స్కోరు ప్రామాణికంగా చూడకుండా ప్లాట్లను ఆస్తిగా పరిగణించేందుకు అంగీకరించారు. ఈ మేరకు ఇప్పటికే నెల్లూరులో 45, కావలి 99, కందుకూరు 24, ఆత్మకూరులో 21 మందికి ఇచ్చారు. దీనిపై మెప్మా పీడీ లీలారాణి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా 207 మందికి బ్యాంకులు రుణాలు ఇచ్చాయని, అర్హులైన 700 మందికి మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో శ్రీవాణి,పద్మావతి విద్యార్థుల ముందంజ



పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 13:2025 జూన్ లో జరిగిన డిగ్రీ ద్వితీయ సంవత్సరం నాలుగవ సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో శ్రీవాణి, పద్మావతి డిగ్రీ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యధిక మార్కులతో పాటు అత్యధిక ఉత్తీర?త శాతాన్ని సాధించి ముందంజలో ఉన్నారని కరెస్పాన్డెంట్ క ృష?మూర్తి రెడ్డి తెలిపారు.ఈ ఫలితాలలో బిఎస్సి కంప్యూటర్ అప్లికేషన్స్ గ్రూప్ నుండి హారతి 92శాతం,ఎస్.ఎఫ్ రింగ్ 91,బీసీఏ గ్రూపు నుండి ఎం.లక్ష్మి 93,హేమావతి 91,బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ నుండి అనుశ్రీ 93,నందిని ప్రియ 92, మౌనిక 91,మమత 92,బిఎస్సి హార్టికల్చర్ నుండి లయ 94శాతం, చిలకమ్మ 92,సెల్వి 91శాతం సాధించారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ ఫలితాలలో కళాశాల నుండి డిస్టెన్స్ 84 మందికి,ప్రథమ శ్రేణిలో 72 మంది విద్యార్థులు సాధించారని తెలిపారు. ఇంతటి విజయానికి కారకలైనటువంటి అధ్యాపక బ ృందాన్ని మరియు విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ సిపి శ్రీవాణి అభినందించారు.

## ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణకు ఘన సన్మానం

నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 13:ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ ను తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ఘనంగా సన్మానించారు. గూడూరు కిషోర్ కుమార్ ఆహ్వానం మేరకు శనివారం చిన్ని రామ సత్యనారాయణ తన కుటుంబ సభ్యులతో కలిసి నాయుడుపేట పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయానికి విచ్చేశారు.ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చిన్ని రామ సత్యనారాయణ దంపతులకు నాయుడుపేట ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు పెసల జయరాజ గోపాల్, ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర కార్యదర్శి కనుమర్లపూడి సుబ్రహ్మణ్యం, తిరుపతి జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ లు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా



సన్మానించారు.ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ లోక్ అదాలత్



నెల్లూరు పెన్ పవర్ డిసెంబర్ 13. జిల్లా జడ్జిల ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ఆవరణలో నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమము ఉదయం 10 నుంచి సాయంత్రం ఐదు వరకు జరిగినది.ఇందులో లోక్ అదాలత్ నోటీసులు అందుకున్న బకాయి దారులు 500 మంది హాజరయ్యారు.నోటీసులు అందుకున్న వారు లోక్ అదాలత్ ద్వారా చెల్లించిన మొత్తము ఇంటి పన్ను 27 లక్షలు, కొళాయి పన్ను 32.59 లక్షలు, ఖాళీ స్థలం పన్ను 1.00 లక్ష, ట్రేడ్ లైసెన్సులు 4.50 లక్షలు చెల్లించారుఅలాగే గడిచిన మూడు రోజులలో లోక్ అదాలత్ ద్వారా నోటీసులు అందుకున్న బకాయిదారుల నుంచి 4.50 కోట్లు నగర పాలక సంస్థ ఖజానాకు జమ అయినదని, మొత్తం కలిపి 5.13 కోట్లు వసూళ్లు జరిగాయని కమిషనర్ వై.ఓ నందన్ తెలియజేశారఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా నోటీసులు అందుకొని ఇంకను బకాయిలు చెల్లించని వారిపై కోర్టు ద్వారా తదుపరి చర్యలు తీసుకుంటామని తెలియజేశారతాగునీటి కుళాయి పన్నుల వసూళ్లలో విశేషంగా క ృషి చేసిన ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శేషగిరిరావును ఈ సందర్భంగా గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ రంగారావు, నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది హాజరయ్యారు.

## గంజాయి నుండి భావి భారత పౌరులు కాపాడుకుందాం

తిరుపతి టౌన్ : ఆంధ్రప్రదేశ్లో పాఠశాల పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తూ పిల్లలకు అలవాటు చేస్తున్న గంజాయి మాఫియా ముఠాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, పిల్లలకు గంజాయి చేరువు కాకుండా తగు జాగ్రత్త తీసుకుంటూ భావి భారత పౌరులను కాపాడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు తెలియజేశారు. శనివారం తిరుపతి పెద్దకాపు లేఅవుట్ లోని తిరుపతి జిల్లా యూటీఎఫ్ కార్యాలయంలో భావి భారత పౌరులను గంజాయి నుంచి రక్షిద్దాం అనే వాల్ పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ నిర?యం మేరకు ప్రతి పాఠశాలలో యుటిఎఫ్ గంజాయి వ్యతిరేక ఏవేర్నెస్ ప్రచారం నిర్వహించాలని, పిల్లలకు, తల్లిదండ్రులకు, సమాజానికి గంజాయి వల్ల ఏర్పడే దుష్ప్రభావాలను వివరించే దానికి ఉపాధ్యాయులు క అషి చేయాలని కోరారు.గంజాయి బారి నుండి విద్యార్థులను %--% యువతను కాపాడుదాం అంటూ యుటి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షు లు నక్కా వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు.ఒకప్పుడు కొన్ని వయసుల వారికి, కొన్ని వ్యవస్థలకే పరిమితమైన మత్తు పదార్థాలు ఇప్పుడు రోడ్లమీద విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, అందులో గంజాయి ప్రధాన పాత్ర పోషిస్తున్నదని, అభం %--% శుభం తెలియని చిన్న పిల్లలు సైతం గంజాయికి బానిసై జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగడంతోపాటు, దేశ భవిష్యత్తును కాపాడాల్సిన యువత ఈరోజు గంజాయి మత్తుకు బానిసై వినాశకర దోరణల వైపు పయనిస్తోందని, దీనిని ప్రజలందరూ ముక్తకంఠంతో ఎదుర్కోవాలని తెలిపారు. గతంలో గంజాయి ప్యాకెట్ రూపముతో దొరికేదని ఇప్పుడు చాక్లెట్లు, బిస్కెట్లు కూల్ డ్రింకు రూపంలో అందుబాటులోకి రావడం వల్ల విద్యార్థులకు ప్రారంభోత్సవం గంజాయి కలిపిందని తెలియడం లేదని, తర్వాత ఇబ్బంది పడే పరిస్థితి తర్వాత మాత్రమే గుర్తిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు .గంజాయి కి అలవాటు పడిన పిల్లలు యొక్క ముఖం పాలిపోయి ఉంటుందని, కళ్ళు ఎర్రగా ఉంటాయని ,ఒంటరిగా ఉండటానికి ప్రయత్నం చేస్తారని, ఆందోళనలో ఉంటారని అలాంటి వారిని గుర్తించి తగు కౌన్సిలింగ్ ఇప్పించాలని కోరారు.సామాజిక స్ప అహ కలిగిన సంఘమైన యుటిఎఫ్ భావి భారత పౌరులను గంజాయి మహమ్మారి నుంచి కాపాడడం కోసం రెండు లక్షల కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తోందని తెలిపారు. దానితోపాటు ప్రతి ఉపాధ్యాయుడూ ఈ విషయంలో కోరారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి కే ముత్యాల రెడ్డి, గౌరవాధ్యక్షులు దండు రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి సి సురేష్, ఏ పద్మజ, సీనియర్ నాయకులు వయ్యాల మధు, హస్తి మురళీక అష?మరాజు తదితరులు పాల్గన్నారు.

## మంత్రి సవితమ్మకు ఘన సన్మానం చేసిన ఎమ్మెల్యే బొజ్జల



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ ,13 :నేషనల్ హ్యాండీక్రాఫ్ట్ వీక్ 2025 లో భాగంగా శ్రీకాళహస్తి లో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొన్న మంత్రి సవితమ్మ , మంత్రివర్యులు కి స్వాగతం పలికిన శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ,ఊరందూరు లో ఎమ్మెల్యే ఇంటికి వెళ్లిన మంత్రివర్యులు ను కలంకారీ శాలువతో సన్మానించిన బొజ్జల బ ృందమ్మ విశ్వబ్రాహ్మన్లకు పనిముట్లను అందించిన మంత్రి

## పార్టీ గెలుపు కోసం అహర్నిశలు శ్రమిస్తాం



శ్రీకాళహస్తి , పెన్ పవర్ ,డిసెంబర్ 13 :వైఎస్ ఆర్సిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు యువతను బలోపేతం చేసే విధంగా కమిటీలను త్వరగా పూర్తిచేసి శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఏమి చెబితే అది పూర్తి చేసేందుకు అహర్నిషలు శ్రమిస్తామని పట్టణ యువజన అధ్యక్షులుగా ఎన్నికైన మల్లెంబాకం మునిక ృషా?రెడ్డి తెలిపారు.వైయస్సార్సిపి కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి మునిక ృషా?రెడ్డిని పట్టణ యువజన విభాగ అధ్యక్షులుగా నియమిస్తూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవి ఇచ్చినందుకు పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధు సూదన్ రెడ్డికి మాజీ శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులకి క ృతజ్ఞతలు తెలిపారు.యువతను బలోపేతం చేసుకొని 2029 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు క ృషి చేసే విధంగా పక్క ప్రణాళికతో యువతతో కలిసి ముందు కెళ్తామన్నారు.

## పట్టణంలో ప్రశాంతంగా నవోదయ అర్హత పరీక్ష

పలమనేరు,పెన్ పవర్,డిసెంబరు 13,పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం నవోదయ విద్యాలయ పాఠశాలల్లో అడ్మిషన్స్ కొరకు నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా జరిగిందని మండల విద్యాశాఖాధికారిని లీలారాణి అన్నారు.ఈ పరీక్షలలో 254 విద్యార్థులకు గాను 155 మంది విద్యార్థులు హాజరయ్యారని,అలాగే 99 మంది విద్యార్థులు గైర్హాజరైనారన్నారు. పరీక్షలకు హాజరైన విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో బాటు త్రాగునీరు సైతం అందించామన్నారు.ఈ పరీక్షకు డిపార్టుమెంటు అధికారిగా పలమనేరు మండల విద్యా శాఖాధికారిణి లీలారాణి మరియు చీఫ్ ఆఫీసర్ గా పలమనేరు బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత వ్యవహరించారు



## 15న మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

నాయుడుపేట, పెన్ పవర్, డిసెంబర్ 13నాయుడుపేట పట్టణంలోని అంబేద్కర్ భవన్ లో ఈనెల 15 వ తేదీ సోమవారం మేమున్నాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోవా బ్లడ్ బ్యాంకు,అమరావతి గెస్ట్ ఇన్ సహకారంతో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు మేమున్నాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూరాకు గోపి,సివి రామన్ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ గాదిరెడ్డి గోపి తెలియజేశారు.శనివారం నాయుడుపేట పట్టణంలోని సివి రామన్ డిగ్రీ కళాశాలలో రక్తదాన శిబిరం



కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాటికి పోయే ప్రాణాలను గూటికి చేర్చే మహత్తర కార్యక్రమం రక్తదానం అన్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు.ఈ పుణ్య కార్యక్రమములో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సివి రామన్ డిగ్రీ కళాశాల ఏవో వెంకటేశ్వర్లు, మేమున్నాం ఫౌండేషన్ సభ్యులు వై.అద్విక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హైవే, టోల్ ప్లాజాల వద్ద నెల్లూరు పోలీసుల నాకా బంది

**నెల్లూరు: పెన్ పవర్:** శుక్రవారం రాత్రి హైవే పాయింట్స్, టోల్ ప్లాజాలు, కూడళ్ళలో నాకా బంది నిర్వహించి, విస్తృతంగా నెల్లూరు పోలీసులు తనిఖీ చేపట్టారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా, వాహనాల తనిఖీని తీవ్రతరం చేసి, గాంజా సేవించడం, నిల్వ, అమ్మకాలు, రౌడీయిజం, దౌర్జన్యాలు, దోపిడీ, దొంగతనాల నిర్మూలించాలని, అసాంఘీక కార్యకలాపాలు అడ్డుకట్ట వేయుటకు నాకా బంది నిర్వహించారు. ఈ తనిఖీల్లో పదిహేను ఒపెన్ డ్రింకింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ 34 కేసులు, ఓవర్ స్పీట్/రాష్ డ్రైవింగ్-5 కేసులు, మూడు వాహనాలు సీజ్ చేసారు.

# పంచాయితీల్లో పట్టు నిరూపించుకున్న గులాబీ

## మూడో స్థానానికి పరిమితమైన కమలం

## ఇండిపెండెంట్ల కంటే తక్కువ స్థానాలు




**హైదరాబాద్, డిసెంబర్ 13, పెన్ పవర్:**అంత అన్నారు. ఇంత అన్నారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా అంతా తమదే అన్నారు. ఢిల్లీలో అధికారంలో ఉండి..రాష్ట్రస్థాయిలో 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలు, పైగా ఇద్దరు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నా..పంచాయతీ పోరులో మాత్రం సత్తా చాటడంలో కమలం లెక్కలు తారుమారయ్యాయట. ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో బీజేపీ ఒకటి అనుకుంటే రిజల్ట్ మరోలా వచ్చిందన్న టాక్ వినిపిస్తోంది. మెజారిటీ గ్రామ పంచాయతీల్లో బీజేపీ మద్దతు ఇచ్చిన సర్పంచ్ అభ్యర్థులు అసలు బరిలోనే లేకపోవడం ఆశ్చర్యానికి గురి చేసిందట.కొన్ని చోట్ల పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు పోటీలో ఉన్నా..పదుల సంఖ్యలోనే ఓట్లు రావడం కూడా చర్చకు దారితీస్తోంది. మరి కొన్నిచోట్ల బీజేపీ సానుభూతిపరులు, కార్యకర్తలు, హిందుత్వవాదుల ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ నాయకత్వ లోపంతోనే సర్పంచ్ పదవులను గెలుచుకోలేకపోయామని క్యాడర్ మదనపడుతోందట. పల్లెల్లో పార్టీ బలపడేందుకు ఉపయోగపడే వార్డు మెంబర్, సర్పంచ్ ఎన్నికలను బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు అంత సీరియస్ తీసుకోలేదని అసంతృప్తితో రగిలిపోతున్నారట.మామూలుగా అయితే లోకల్ బాడీ ఎన్నికల్లో అధికార పార్టీదే అప్పర్ హ్యాండ్ ఉంటుంది. అందుకు తగ్గట్లే ఫస్ట్ ఫేజ్ సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో కాంగ్రెస్ మద్దతుదారులు గెలిచినట్లు స్పష్టం అవుతోంది. అయితే సర్పంచ్ ఎన్నికలను బీఆర్ఎస్ లైట్ తీసుకున్నప్పటికీ సెకండ్ ప్లేస్ నిలవడంతో గులాబీ లీడర్లు హ్యాపీగా ఫీల్ అవుతున్నారట.లోకల్ లీడర్లు, బీఆర్ఎస్ క్యాడర్ ఫైట్ చేసి గెలిస్తేనే రెండోస్థానంలో నిలిచామని..పార్టీ పరంగా తాము సీరియస్‌గా తీసుకుని..ప్రచారం, అభ్యర్థుల ఎంపిక మిగతా విషయాలన్నింటిపై ఫోకస్ పెడితే..తమకు కూడా అధికార పార్టీతో సమానంగా ఫలితాలు వచ్చేవని లెక్కలు వేసుకుంటోందట కారు పార్టీ. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని ప్రజలు తీర్పు ఇచ్చారని కూడా బీఆర్ఎస్ లీడర్లు చెప్పుకోవడం ఆసక్తికరంగా మారింది. ఇక ఎటొచ్చి బీజేపీ పరిస్థితే గమ్మత్తుగా తయారైందట. కనీసం థర్డ్ ప్లేస్‌లో కూడా నిలవకపోవడం ఆ పార్టీకి మింగుడు పడటం లేదట.ఇండిపెండెంట్ల కంటే బీజేపీ గెలిచిన స్థానాలు చాలా తక్కువగా ఉండటం చర్చనీయాంశంగా మారింది. 8 మంది ఎంపీలు, 8 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో కూడా..మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో..కమలం పార్టీ చెప్పుకోదగ్గ ఫలితాలు రాబట్ట లేకపోయిందట. తమ నియోజకవర్గాల్లో పట్టు కోసమైనా..ఎంపీలు, ఎమ్మెల్యేలు గట్టి ప్రయత్నం చేయలేదన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏదో పోటీలో పెట్టామంటే పెట్టాం అన్నట్లుగా పెద్దగా ఫోకస్ చేయలేదట. పార్టీ సానుభూతిపరులే కొన్ని చోట్ల పట్టుబట్టి గెలిచారని..పార్టీ పరంగా, లీడర్ల పరంగా పంచాయతీ ఎన్నికలపై ప్రత్యేక వ్యూహరచన అమలు చేసిందే లేదని క్యాడర్ తీవ్ర అసంతృప్తితో ఉందట.ఇలా అయితే వచ్చే ఎన్నికల్లో ఇప్పుడు ఎంపీలు, ఎమ్మెల్యేలు కూడా మళ్లీ గెలవడం కష్టమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారట. సర్పంచ్ ఎన్నికలనే లైట్ తీసుకుంటే.. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలతోపాటు %+నవీజ%, మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సింబల్ ఉంటుంది. అప్పుడు అధికార కాంగ్రెస్ ఎలాగూ సీరియస్‌గా తీసుకుంటుంది. ఆ పార్టీకి ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికార యంత్రాంగం అంతా అడ్వాంటేజ్‌గా ఉంటుంది. ఇక బీఆర్ఎస్‌కు ఇప్పటికీ క్యాడర్ బలంగా ఉంది.ప్రతిపక్ష పాత్ర పోషించడంలో ఆ పార్టీ నేతలు కీలకంగా వ్యవహరిస్తుండటంతో..కారు పార్టీ ఎంపీటీస, జడ్పీటీసీ ఎన్నికలపై ధీమాగా ఉందట. ఇక బీజేపీ స్టేట్ చీఫ్ రామ్‌చందర్‌రావుకే రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు అతిపెద్ద సవాల్‌గా మారాయన్న టాక్ నడుస్తోంది. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం అని ప్రూవ్ చేయాలంటే..సెకండ్ ప్లేస్‌లో అయినా నిలవకపోతే..రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో అనుకున్న ఫలితాలు సాధించడం కష్టమన్న భావనలో ఉన్నారట కమలం పార్టీ కార్యకర్తలు.

# తెలంగాణకు నాలుగు కొత్త కేంద్రీయ విద్యాలయాలు

**హైదరాబాద్, డిసెంబర్ 13, పెన్ పవర్::** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలు మంజూరయ్యాయి. ఈ కొత్త పాఠశాలలు భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, జగిత్యాల (చెల్గల్), వనపర్తి (నాగవరం) జిల్లాల్లో ఏర్పాటు కానున్నాయి. ముఖ్యంగా మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కేంద్ర విద్యా ప్రమాణాలు అందుబాటులోకి రానున్నాయి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం దేశవ్యాప్తంగా పలు కీలక నిర?యాలకు ఆమోదం తెలిపింది. ఈ నిర?యాలలో అత్యంత ముఖ్యమైనది.. దేశవ్యాప్తంగా కొత్తగా 57 కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు ఆమోదం తెలపడం. ఈ ప్రతిపాదనలో భాగంగా.. తెలంగాణ రాష్ట్రానికి నాలుగు (4) కొత్త కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేస్తూ కేంద్రం అదనపు చేయూతను అందించింది. ఈ వివరాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష?వ్ మీడియాకు వెల్లడించారు. తెలంగాణలో ఇప్పటికే ఉన్న 35 కేంద్రీయ విద్యాలయాలకు ఈ నాలుగు కొత్త పాఠశాలలు తోడవడంతో, రాష్ట్రంలో మొత్తం కేంద్రీయ విద్యాలయాల సంఖ్య 39కి చేరుకుంది. ఈ కొత్త విద్యాలయాలు ముఖ్యంగా వెనుకబడిన, మారుమూల ప్రాంతాల విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

కొత్త కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటు కానున్న ప్రాంతాలు, వాటి ప్రయోజనాలు ఇలా ఉన్నాయి. అందులో ఒకటి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం పరిధిలో ఉంది. ఇక్కడ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా స్థానిక విద్యార్థులకు, ముఖ్యంగా వెనుకబడిన వర్గాల వారికి మెరుగైన ప్రాథమిక, సెకండరీ స్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది.మరొక కేంద్రం ములుగు జిల్లా పరిధిలో ఏర్పాటు. ఇది గిరిజన ప్రాంతం కావడంతో.. ఇక్కడి విద్యార్థులకు కేంద్ర విద్యా ప్రమాణాలకు అనుగుణంగా నాణ్యమైన విద్య లభిస్తుంది. జగిత్యాల జిల్లా - చెల్గల్, వనపర్తి జిల్లా - నాగవరం శివార్ లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. కేంద్రీయ విద్యాలయాల మంజూరుతో పాటు.. గత రెండు సంవత్సరాలుగా తెలంగాణలో విద్యా రంగం బలోపేతం కోసం కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారీగా నిధులను కేటాయించింది.నూతన విద్యా విధానానికి అనుగుణంగా తెలంగాణలో పీఎం-శ్రీ పాఠశాలల అభివృద్ధికి కూడా కేంద్రం నిధులు మంజూరు చేయగా.. దీని ద్వారా కేంద్ర విద్యా సంస్థల విస్తరణ ద్వారా, విద్యార్థులు తమ సొంత ప్రాంతాల్లోనే మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం సుగమం అవుతుంది. ఇవి కాకుండా.. కేంద్ర కేబినెట్ సమావేశంలో 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి కీలక నిర?యాలపై కూడా చర్చించారు.

# సంక్రాంతి పండుగకు భారీగా ట్రైన్స్



**విజయవాడ, డిసెంబర్ 13, పెన్ పవర్:** సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే పలు ప్రత్యేక రైళ్లను ప్రకటించింది. సాధారణంగా టికెట్లు దొరకని ఈ సమయంలో.. ఈ రైళ్లు ప్రయాణికులకు ఉపశమనం కలిగిస్తాయి. సికింద్రాబాద్-అనకాపల్లి (జనవరి 4, 11, 18 తేదీల్లో), హైదరాబాద్-గోరఖ్‌పూర్ (జనవరి 9, 16, 23 తేదీల్లో) రూట్లలో ఈ రైళ్లు నడుస్తాయి. ఈ ప్రత్యేక రైళ్లకు విజయవాడ, ఖమ్మం, వరంగల్, నిజామాబాద్ వంటి స్టేషన్లలో స్టాప్‌లు ఉంటాయి. ప్రయాణికులు ముందుగానే రిజర్వేషన్ చేసుకుని ప్రయాణ సౌకర్యాన్ని పొందవచ్చు.సంక్రాంతి పండుగ సమయంలో రైలు ప్రయాణం అనేది తెలుగు రాష్ట్రాల ప్రజలకు, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ వాసులకు పెద్ద సవాలు. హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో ఉద్యోగాలు చేసేవారు అధిక సంఖ్యలో తమ స్వగ్రామాలకు వెళ్లేందుకు ప్రయత్నించడంతో.. ఆ సమయంలో రైలు రిజర్వేషన్ టికెట్స్ దరొకడం చాలా కష్టంగా ఉంటుంది. ఒక వేళ బుక్ చేసుకున్నా.. వెయిటింగ్ లిస్ట్‌లో ఉండటం సాధారణంగా కనిపిస్తుంది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వే ప్రయాణీకుల రద్దీని తగ్గించేందుకు ముందస్తుగా కొన్ని ప్రత్యేక రైళ్లను ప్రకటించింది.సంక్రాంతి పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని వివిధ ముఖ్య ప్రాంతాలకు (విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, విజయవాడ వంటివి) అనుసంధానం చేస్తూ ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నారు. ఈ రైళ్ల షెడ్యూల్ వివరాలను రైల్వే ప్రకటించింది. అందులో ఒకటి.. సికింద్రాబాద్- అనకాపల్లి మధ్య స్పెషల్ (07041/07042) ట్రైన్. రైలు నంబర్ 07041 సికింద్రాబాద్- అనకాపల్లి వరకు.. 2026 జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 4, 11, 18 తేదీల్లో ఈ రైలు నడుస్తుంది. రైలు నంబర్ 07042 అనకాపల్లి- సికింద్రాబాద్ వరకు.. 2026 జనవరి నెలలో సోమవారాలు అంటే జనవరి 5, 12, 19 తేదీల్లో నడుస్తుంది.ఇక హైదరాబాద్- గోరఖ్‌పూర్ స్పెషల్ (07075/07076) ట్రైన్ విషయానికి వస్తే.. రైలు నంబర్ 07075 హైదరాబాద్- గోరఖ్‌పూర్ వరకు.. జనవరి నెలలో శుక్రవారాల్లో అంటే జనవరి 9, 16, 23 తేదీల్లో నడుస్తుంది. రైలు నంబర్ 07076 గోరఖ్‌పూర్ %--% హైదరాబాద్ మధ్య.. జనవరి నెలలో ఆదివారాల్లో అంటే జనవరి 11, 18, 25 తేదీల్లో నడుస్తుంది.మచిలిపట్నం- అజ్మీర్ మధ్య స్పెషల్ (07274/07275) ట్రైన్.. రైలు నంబర్ 07274 మచిలీపట్నం- అజ్మీర్ వరకు.. ఈ రైలు 2025 డిసెంబర్ 21వ తేదీన (ఆదివారం) ప్రయాణిస్తుంది. రైలు నంబర్ 07275 అజ్మీర్-మచిలీపట్నం వరు.. ఈ రైలు 2025 డిసెంబర్ 28వ తేదీన నడుస్తుంది.ఈ ప్రత్యేక రైళ్లు పలు ముఖ్యమైన స్టేషన్లలో ఆగుతాయి. ఉదాహరణకు.. సికింద్రాబాద్-అనకాపల్లి రూట్‌లో ఇవి గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్ వంటి స్టేషన్లలో ఆగుతాయి. అదేవిధంగా.. దూర ప్రాంతాలకు వెళ్లే ప్రత్యేక రైళ్లు మహబూబాబాద్, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, బాసర్, ధర్మాబాద్, నాందేడ్, పరాసీ, జాల్నా, సంభాజీనగర్, మన్మాడ్, భుసావల్, భోపాల్, ఉజ్జయిని వంటి అనేక కీలక స్టేషన్‌లలో స్టాప్‌లు కలిగి ఉంటాయని దక్షిణ మధ్య రైల్వే స్పష్టం చేసింది.రైల్వే అధికారులు ప్రయాణికుల సౌకర్యార్థమే ఈ ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు తెలిపారు. రద్దీని బట్టి భవిష్యత్తులో మరిన్ని రైళ్లను నడిపేందుకు చర్యలు చేపడతామని కూడా హామీ ఇచ్చారు. పండుగకు ముందుగానే ఈ ప్రత్యేక రైళ్లలో టికెట్లను రిజర్వేషన్ చేసుకోవడం ద్వారా ప్రయాణికులు ఇబ్బందులు పడకుండా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చు

# అప్పుడు వద్దు... ఇప్పుడు ముద్దా...

**కడప, డిసెంబర్ 13, పెన్ పవర్:** షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ అనే కంపెనీ పేరు వింటే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు జగన్ గుర్తుకు వస్తారు. వైఎస్ఆర్‌సీపీ హయాంలో ఈ కంపెనీకి ఏపీలో అగ్ర తాంబూలం దక్కింది. పవర్ రంగానికి చెందిన కాంట్రాక్టులు, ట్రాన్స్ ఫార్మర్ల సరఫరా చేసే కాంట్రాక్టులు అన్నీ ఈ కంపెనీకే దక్కేవి. టీడీపీ నేతలు కూడా తీవ్రంగా ఆరోపణలు చేసేవారు. టీడీపీ రాగానే ఆ కంపెనీ అక్రమాలన్నీ బయటకు తీస్తారని అనుకున్నారు. కానీ ఆ కంపెనీకి టీడీపీ ప్రభుత్వంలోనూ ప్రాధాన్యత లభిస్తోంది. తాజాగా వంద కోట్లకుపైగా స్టాంప్ డ్యూటీని మినహాయిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ అనుబంధ సంస్థ అయిన సూర్యచక్ర డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కు భారీ స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇచ్చింది. ఈ మినహాయింపు మొత్తం రూ. 104.51 కోట్లు. ఈ మేరకు జీవోలు జారీ అయింది. షిరిడీసాయి ఎలక్ట్రికల్స్ ఇప్పటికే శ్రీసిటీ లో రూ. 3,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టి సోలార్ ప్యానల్స్ ఫ్యాక్టరీ పెట్టాలనుకుంటోంది. ఇప్పుడు కంపెనీ తన అనుబంధ సంస్థ సూర్యచక్ర డెవలపర్స్ ద్వారా కొత్తగా మరో రూ. 2,000 కోట్ల పెట్టుబడి పెడతామని మినహాయింపులు కోరింది. ప్రభుత్వం డిసెంబర్ 2025లో జారీ చేసిన %+ూ వీం. చీశీ%. 9 ప్రకారం.. 5,000 ఎకరాలకు పైగా కాకుండా కొనుగోలు చేసే భూమికి 100 శాతం స్టాంప్ డ్యూటీ మినహాయింపు ఇస్తున్నారు. సూర్యచక్ర డెవలపర్స్ కొనుగోలు చేసిన భూమి విలువ రూ. 1,045 కోట్లు కాగా, దానిపై వచ్చే స్టాంప్ డ్యూటీ పూర్తిగా మాఫీ చేశారు. దీని వల్ల ఆ కంపెనీకి రూ. 105 కోట్ల లాభం ఉంటుంది. షిరిడీసాయికి ఇది మొదటిసారి కాదు. గతంలోనూ 2021%--%23 మధ్య అంటే జగన్ హయాంలోనూ ఈ కంపెనీకి సుమారు రూ. 200 కోట్లకు పైగా స్టాంప్ డ్యూటీ, ల్యాండ్ కన్వర్షన్ ఛార్జీలు మాఫీ చేశారు. మొత్తం మీద ఈ కంపెనీకి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ. 300 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు వచ్చాయి.టీడీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ కు 8,365 ఎకరాల భూమి కేటాయించారు. పదేళ్ల కిందట షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ట్రాన్స్ ఫార్మర్లు తయారు చేసే కంపెనీ. తర్వాత భారీ విద్యుత్ కంపెనీగా మారింది. విద్యుత్ ప్రాజెక్టులు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులు కడతామని ఒప్పందాలు చేసుకుంది. ఈ కంపెనీ నర్రెడ్డి విశ్వేశ్వర్ రెడ్డి అనే వ్యక్తికి చెందినది. రామయపట్నం వద్ద సోలార్ ప్లేట్లు తయారు చేస్తామంటూ ఓ కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ ఇండో సోల్ పేరుతో ప్రారంభించింది. పది లక్షల అథరైజ్డ్ క్యాపిటల్‌తో ప్రారంభమైన ఈ కంపెనీ పెద్ద ఎత్తున భూముల్ని తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు షిరిడిసాయి ఎలక్ట్రికల్స్‌కు కడప నగరానికి ఆనుకుని ఉన్న ఐటీ సెజ్ భూములు.కానీ డీ నోటిఫై చేసి 49.8 ఎకరాలను కేటాయించారు. సోమశిల వద్ద కూడా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సోమశిల వద్ద 900 మెగావాట్ల ప్రాజెక్టులకు అనుమతి ఇచ్చింది. అల్లూరి సీతారామరాజుజిల్లా ఎర్రవరం వద్ద 1200 మెగావాట్ల విద్యుత్ ప్రాజెక్టును షిరిడి సాయి సంస్థకు ప్రభుత్వం నామినేషన్ పద్దతిలో జగన్ ప్రభుత్వం కేటాయించింది. ఇది చట్ట విరుద్ధమని టీడీపీ ఆరోపించింది.ఈ కంపెనీ తీరుపై పవన్ కల్యాణ్ విచారణకు కూడా ఆదేశించారు. శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతోందని ఫిర్యాదులు ఉన్నాయి. తమ హయాంలో తమ బినామీ అని ప్రచారం చేసినా.. ఇప్పుడు ఆ సంస్థకు పెద్ద ఎత్తున భూములు, రాయితీలు కల్పించడాన్ని వైసీపీ కూడా ప్రశ్నించడం లేదు. ఆ సంస్థకు మద్దతుగానే వైసీపీ ఉంది. అంటే.. రెండు పార్టీలకూ షిరిడిసాయి దగ్గర సంస్థ అని అర్థమవుతోంది. కానీ ఆరోపణలు చేసిన టీడీపీ ప్రజలకు సమాధానం చెప్పాల్సి ఉంటుందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# అమరావతికి అడ్డంకులు క్లియరైనట్టేనా



**విజయవాడ, డిసెంబర్ 13, పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతిని నోటిఫై చేయడానికి కేంద్రం అభ్యంతరం వ్యక్తం చేస్తుందనే ప్రచారం జోరుగా సాగుతోంది. దీనికి సంబంధించిన బిల్లును తిరిగి పంపించిందని కూడా వార్తలు వస్తున్నాయి. న్యాయపరమైన చిక్కులు, నిధులు సమస్యల కారణంగానే కేంద్రం ఈ నిర?యం తీసుకుందని అంటున్నారు. అయితే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి స్పందన లేదు. ఇంకా పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయని ఎప్పుడైనా బిల్లు ఆమోదం పొందవచ్చని అంటున్నారు. మొత్తానికి ఈ వార్త ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. అమరావతిని ఆంధ్రప్రదేశ్‌గా నోటిఫై చేయించుకుంటే భవిష్యత్‌లో మార్పులు చేర్పులకు అవకాశం ఉండని కూటమి ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర విడిపోయిన తర్వాత కమిషన్ వేసి అమరావతిని రాజధానిగా ఎంపిక చేసింది నాటి టీడీపీ ప్రభుత్వం. అయితే జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాజధానిగా పెట్టేందుకు అంగీకరించలేదు. దీంతో మూడు రాజధానులు అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వివిధ కారణాలతో మూడు రాజధానుల వ్యవహారం కూడా ముందుకు సాగలేదు. తర్వాత జరిగిన ఎన్నికల్లో మూడు రాజధానుల వాదనను ప్రజలు తిరస్కరించారు. 2024లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అమరావతి మాత్రమే ఆంధ్రప్రదేశ్ రాజధాని అని స్పష్టం చేసింది. అక్కడ అభివృద్ధి పనుల కోసం వివిధ ఆర్థిక సంస్థలతో ఒప్పందాలు చేసుకుంది. కేంద్రం కూడా దీనికి ఓకే చెప్పింది. అయితే కూటమి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా తర్వాత వచ్చిన ప్రభుత్వాలు మళ్లీ మార్చకుండా ఉంటాయా అనే అనుమానం ఉంది. దీంతో భవిష్యత్‌లో ఇలాంటి గందరగోళానికి ఆస్కారం లేకుండా ఉండేందుకు కేంద్రమే ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేసేలా ప్రయత్నాలు చేస్తోంది.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా నోటిఫై చేయాలని కేంద్రానికి కూటమి ప్రభుత్వం బిల్ పంపించింది. 2014 నుంచి గుర్తించాలని పేర్కొంది. ఇలా చేస్తే చట్టపరమైన సమస్యలు వస్తాయని కేంద్రం భావిస్తుందని అంటున్నారు. 2024 నుంచి గుర్తిస్తే అప్పటి వరకు చేసిన ఖర్చులపై కూడా న్యాయపరమైన చిక్కులు ఎదురయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే ఇప్పటికే పంపిన బిల్లును తిరిగి వెనక్కి పంపించారని అంటున్నారు. ప్రత్యామ్నాయాలతో బిల్లు పంపించాలని సూచించినట్టు చెబుతున్నారు. తిరిగి వచ్చిన బిల్లుపై చంద్రబాబు సర్కారు న్యాయనిపుణులతో చర్చిస్తోందని అంటున్నారు. దీనికి పరిష్కార మార్గాలను కనుక్కునే పనిలో ఉన్నారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు పూర్తి అయ్యే లోపుపంపిస్తే కేంద్రం అంగీకరించి సభలో ప్రవేశ పెట్టే ఛాన్స్ ఉందని అంటున్నారు. లేకుంటే మళ్లీ బడ్జెట్ సమావేశాల వరకు ఎదురు చూడాల్సి వస్తుందని చెబుతున్నారు. ఈ వ్యవహారంపై అటు కేంద్రం నుంచి కానీ, రాష్ట్ర ప్రభుత్వం నుంచి కానీ ఎలాంటి ప్రకటనలు చేయలేదు. టీడీపీ వర్గాలు కూడా సైలెంట్‌గా ఉన్నాయి. కేంద్రానికి బిల్లు పంపిన సంగతిని మాత్రం ఇప్పటికే ప్రకటించారు. పీ క్యాబినెట్ మే 19, 2025న అమరావతిని రాజధానిగా గుర్తించే రెజల్యూషన్ ఆమోదించి, కేంద్రానికి పంపింది. ఈ రెజల్యూషన్‌లో 2014-2024 వరకు హైదరాబాద్ ఉమ్మడి రాజధానిగా ఉన్న విషయాన్ని పేర్కొంటూ, 2024 తర్వాత అమరావతిని ఏకైక క్యాపిటల్‌గా చట్ట చేయాలని కోరుతున్నారు. కేంద్ర న్యాయమంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపినట్లుగా తెలుస్తోంది. కేంద్రం 2014 చట్టం సెక్షన్ 5(2)ను సవరించే బిల్లును ప్రవేశపెట్టాలని నిర?యించింది. ఈ బిల్లు అమరావతిని రాజధానిగా చట్టబద్ధంగా గుర్తిస్తూ, భవిష్యత్ ప్రభుత్వాలు రాజధాని మార్చకుండా రక్షణ ఇస్తుంది. అయితే, రెట్రోస్పెక్టివ్‌గా 2014 నుంచే అమరావతిని గుర్తించాలా లేక 2024 నుంచా అనే టెక్నికల్ ఇష్యూస్ వల్ల ఆలస్యమవుతోంది. యూనియన్ లా మినిస్ట్రీ డ్రాఫ్ట్ బిల్లుపై కొన్ని ప్రశ్నలు లేవ ని, సరైన లీగల్ జస్టిఫికేషన్‌తో మళ్లీ సమర్పించమని చెప్పింది.నవంబర్ 22, 2025న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హోం మంత్రి అమిత్ షాతో చర్చించారు. డ్రాఫ్ట్ బిల్లు యూనియన్ లా డిపార్ట్‌మెంట్ పరిశీలనలో ఉంది. ఈ బిల్లు యూనియన్ క్యాబినెట్ ముందుకు రానుందని, తదుపరి పార్లమెంట్ సెషన్‌లో ప్రవేశపెట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. కేంద్ర మంత్రి వర్గంలో బిల్లు చర్చించిన తర్వాత పూర్తి స్పష్టత వస్తుందని అధికారుల అంచనా.

# హ్యాట్రిక్ ఫీట్ పై నితీశ్ కుమార్ రెడ్డి కామెంట్స్

- రాష్ట్రం కోసం ఆడటం గర్వంగా ఉందని చెప్పిన నితీశ్ కుమార్ రెడ్డి
- సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో మధ్యప్రదేశ్‌పై హ్యాట్రిక్ ప్రదర్శన
- టీ20ల్లో అత్యుత్తమ గణాంకాలు నమోదు చేసిన యువ ఆల్‌రౌండర్
- పక్కా ప్రణాళికతోనే మూడు వికెట్లు పడగొట్టానని వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** “ఏ జట్టు తరపున ఆడినా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వడానికి ప్రయత్నిస్తాను. ముఖ్యంగా నా రాష్ట్రం కోసం రాణించడం ఎప్పుడూ సంతోషంగా, గర్వంగా ఉంటుంది” అని టీమిండియా యువ సీమ్ బౌలింగ్ ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పేర్కొన్నాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో హ్యాట్రిక్ సాధించిన అనంతరం నితీశ్ కుమార్ రెడ్డి తన అభిప్రాయాలను పంచుకున్నాడు. సీనియర్ స్థాయి క్రికెట్‌లో ఇదే తన మొదటి హ్యాట్రిక్ అని, ఈ ప్రదర్శన ఎంతో సంతృప్తినిచ్చిందని తెలిపాడు.సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ సూపర్ లీగ్ దశలో భాగంగా మధ్యప్రదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో నితీశ్ ఈ ఘనత సాధించాడు. అంబీలోని డీవై పాటిల్ అకాడమీ మైదానంలో జరిగిన ఈ మ్యాచ్‌లో, ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లో నితీశ్ వరుస బంతుల్లో హర్ష్ గవాలి, హర్‌ప్రీత్ భాటియా, రజత్ పాటిదార్‌లను పెవిలియన్‌కు పంపాడు. ఈ మ్యాచ్‌లో మొత్తం 17 పరుగులిచ్చి 3 వికెట్లు పడగొట్టాడు. ఇది టీ20 ఫార్మాట్‌లో అతనికి అత్యుత్తమ ప్రదర్శన. అయితే, నితీశ్ అదుతేంగా రాణించినప్పటికీ ఈ మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు ఓటమి చవిచూసింది.

కాగా, తాను సాధించిన హ్యాట్రిక్ వెనుక స్పష్టమైన ప్రణాళిక ఉందని నితీశ్ వివరించాడు. “ఆఫ్ స్టంప్ పై బంతిని వేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాను. మొదటి రెండు వికెట్లు అలాగే వచ్చాయి. మూడో బంతికి పదునైన స్క్రాంబుల్డ్ సీమ్ డెలివరీ వేయాలని నమ్మాను. అది లోపలికి దూసుకొచ్చి ఇన్‌సైడ్ ఎడ్జ్ తీసుకుంది. గతంలో రంజీ ట్రోఫీలో కూడా పాటిదార్‌ను ఇదే తరహాలో ఔట్ చేశాను” అని బీసీసీఐ డొమెస్టిక్ క్రికెట్ సోషల్ మీడియా ఖాతాలో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నాడు.

# స్వదేశానికి విరాట్ కోహ్లీ.. మెస్సిని కలుస్తాడా?

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ శనివారం ముంబయికి చేరుకున్నాడు. తన సతీమణి, బాలీవుడ్ నటి అనుష్క శర్మతో కలిసి స్వదేశానికి వచ్చాడు. ఇటీవల సఫారీలతో మూడు వన్డేల సిరీస్‌లో ఆడిన అనంతరం విరాట్ లండన్ వెళ్లాడు. కొన్ని రోజుల వ్యవధిలోనే కోహ్లీ ఫ్యామిలీతో కలిసి ముంబయికి చేరుకోవడంతో ఫ్యాన్స్ రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. భారత పర్యటనలో ఉన్న అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి (%ూఱశీఅవశ్రీ వీవంంఱ%)ని కలవడానికే విరుష్క దంపతులు స్వదేశానికి వచ్చినట్లు ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. గోట్ టూర్ ఆఫ్ ఇండియా'లో భాగంగా మెస్సి మూడు రోజులు భారత్‌లో పర్యటిస్తాడు. 14న ముంబయిలో మెస్సిని కోహ్లీ దంపతులు కలిసే అవకాశమున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఇప్పటికే శనివారం కోల్‌కతా నగరంలో పలు కార్యక్రమాలకు హాజరైన లియోనెల్ మెస్సి హైదరాబాద్ చేరుకున్నాడు. ఇవాళ (శనివారం) రాత్రి గోట్ కప్ పేరుతో ఉప్పల్ స్టేడియంలో నిర్వహించే ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో అర్జెంటీనా స్టార్ బరిలోకి దిగనున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ మ్యాచ్‌లో మెస్సితో కలిసి ఆడతారు. అనంతరం ప్రభుత్వం తరఫున మెస్సిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించనున్నారు. ఈ మ్యాచ్‌కు 3 వేల మంది పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. మెస్సి 14న ముంబయిలో, 15న దిల్లీలో పలు కార్యక్రమాల్లో పాల్గొంటాడు. సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలవడంతో గోట్ పర్యటన ముగుస్తుంది.





# శివమ్ దూబెని ఎనిమిదో స్థానంలో పంపిస్తారా?.. ఏంటీ బ్యాటింగ్ ఆర్డర్





**హైదరాబాద్ పెన్ పవర్:** దక్షిణాఫ్రికాతో రెండో టీ20. భారీ లక్ష్యాన్ని ఛేదించాలి. ఆరంభంలోనే తొలి వికెట్ కోల్పోయింది భారత్ . ఈ స్థితిలో ఒక నిఖార్సైన బ్యాటర్ బరిలోకి దిగి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాలి. కానీ బౌలింగ్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ను పంపించింది మేనేజ్‌మెంట్. నిలదొక్కుకోవడానికి కష్టపడిన అతడు బంతికో పరుగు చొప్పున సాధించి ఔటయ్యాడు. అతడు బ్యాట్‌ను ఝుళిపించకపోవడంతో సాధించాల్సిన రన్‌రేట్ కూడా పెరిగిపోయింది. స్పిన్నర్లను సమర్థవంతంగా ఎదుర్కొని భారీ షాట్లు ఆడే శివమ్ దూబె ను ఎనిమిదో స్థానంలో పంపించారు. అప్పటికే భారత్ జట్టు పరాజయం ఖాయమైంది. ఈ స్థితిలో అతడొచ్చి ఏం సాధిస్తాడు? బ్యాటింగ్ ఆర్డర్ విషయంలో చేసిన ప్రయోగాలు ( బెడిసికొడుతున్నాయనడానికి ఇది తాజా ఉదాహరణ.ఏ జట్టుకైనా ఒక స్థిరమైన బ్యాటింగ్ ఆర్డర్ ఉండాలి. అది టెస్టు అయినా, వన్డే, టీ20 అయినా ఒకేలా ఉండాలి. అప్పుడే ఆ ఆటగాళ్లు ఆ స్థానాల్లోనే కుదురుకొని పరుగులు సాధిస్తారు. మానసికంగా సిద్ధంగాను ఉంటారు. కానీ గౌతమ్ గంభీర్ కోచ్‌గా వచ్చిన తర్వాత ప్రయోగాలు బాగా ఎక్కువైపోయాయి. ఒక మ్యాచ్‌లో ఆడిన ఆటగాడు తర్వాతి మ్యాచ్‌లో ఉంటాడో, లేదో తెలియదు. ముఖ్యంగా బ్యాటింగ్ ఆర్డర్‌లో ఎవరు, ఎప్పుడు వస్తారో అనే గందరగోళం కనిపిస్తుంది. టెస్టులో వాషింగ్టన్ సుందర్‌ను టాప్ ఆర్డర్‌లోకి తీసుకురావడం కూడా ఈ ప్రయోగాల కోవలోకే వస్తుంది. గతంలోనూ భారత జట్టులో ప్రయోగాలు చేసిన సందరాలు ఉన్నాయి. కానీ పరిస్థితికి తగ్గట్టుగా.. అవసరమైతేనే లోయర్ ఆర్డర్ బ్యాటర్లను టాప్ ఆర్డర్‌లోకి పంపేవాళ్లు. సాధారణంగా లోయర్ ఆర్డర్‌లో వచ్చే నయన్ మోంగియా అవసరమైతే ఒక్కోసారి ఓపెనింగ్ చేసేవాడు. బౌలర్ జవగళ్ శ్రీనాథ్ సైతం పించ్ హిట్టర్‌గా ముందుగా వచ్చేవాడు. కానీ కీలక మ్యాచ్‌ల్లో భారత్ ఎప్పుడూ ప్రయోగాలు చేయలేదు. గంభీర్ హయాంలోనే ఇలాంటివి ఎక్కువయ్యాయి. ఎంతగా అంటే టీమ్ఇండియాను దెబ్బతీసేంతగా. ప్రయోగాలు ఎప్పుడూ ఫలవంతంగానే ఉండాలి. జట్టుకు అవి ఎంతగా మేలు చేస్తాయో చూసుకోవాలి. తమ స్థానం ఏంటో తెలియనప్పుడు బ్యాటర్లు కూడా గందరగోళంలో పడిపోతారు. వారిలో ఆత్మవిశ్వాసం లోపిస్తుంది. ఇది ఆ జట్టుకే చేటు. 50 ఓవర్ల ఫార్మాట్లో బ్యాటింగ్ ఆర్డర్ కచ్చితంగా ఉండడం కీలకం. ఆటగాళ్లు గాయపడితే ఆ స్థానంలో అంతేస్థాయి ఉన్న బ్యాటర్లను ఎంచుకోవాలి. మళ్లీ డౌన్ ద ఆర్డర్ బ్యాటర్లను తీసుకొచ్చి ఆ స్థానంలో ఆడిస్తే ఏం ప్రయోజనం. దూబె అనే ఆటగాడు ఆరో స్థానంలో వస్తేనే అతడు ఎక్కువ బంతులు ఆడి వీలైనన్ని పరుగులు సాధిస్తాడు. హార్దిక్ పాండ్య కూడా అయిదో స్థానంలో వస్తేనే అతడు కుదురుకోగలడు. కానీ బ్యాటింగ్ ఆర్డర్‌ను ఇలా మార్చుకుంటూ పోతుంటే కచ్చితంగా జట్టు సమతూకం దెబ్బతింటుంది. రెండో టీ20లో అక్షర్ పటేల్ మూడో స్థానంలో రాకుండా ఉంటే కచ్చితంగా పరిస్థితి వేరేలా ఉండేదేమో. ఏ ఫార్మాట్లో అయినా మూడోస్థానం ఎంతో కీలకం. ఆరంభంలో వికెట్లు పడితే జట్టు స్ట్రైక్ రొటేట్ చేసి ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మూడో స్థానంలో వచ్చే బ్యాటర్‌పై ఉంటుంది. మూడో టీ20లోనైనా సరైన జట్టు కూర్పు, బ్యాటింగ్ ఆర్డర్‌తో బరిలో దిగుతుందేమో చూడాలి. ఒకవేళ అలా జరగకపోతే మరో సిరీస్ ఓటమికి సిద్ధం కావాల్సిందే.



3రోసెస్ స్టార్ రాశి సింగ్ అద్భుతమైన దుస్తులతో అభిమానులను ఆశ్చర్యపరిచింది

# 40ల్లో కూడా 20లా.. పట్టుచీరలో కట్టిపడేస్తున్న అనసూయ!

బుల్లితెర ఇండస్ట్రీలో గ్లామర్ క్వీన్ గా పేరు సొంతం చేసుకున్న అనసూయ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. తన అద్భుతమైన వాక్చాతుర్యంతో.. తన అందంతో అందరి దృష్టిని ఆకట్టుకుంది. న్యూస్ రీడర్ గా తన కెరీర్ ను ఆరంభించిన ఈమె.. చదువుకునే రోజుల్లోనే ఎన్టీఆర్ హీరోగా నటించిన నాగ సినిమాలో లా స్టూడెంట్ గా సునీల్ వెనకాల ఒక చిన్న పాత్రలో కనిపించింది. అయితే ఇవేవీ కూడా ఆమెకు గుర్తింపును అందించలేదు. కానీ ఎప్పుడైతే ప్రముఖ ఎంటర్టైన్మెంట్ షో జబర్దస్త్ లోకి యాంకర్ గా అడుగుపెట్టిందో ఒక్కసారిగా భారీ పాపులారిటీ అందుకుంది. దాదాపు 9 సంవత్సరాల పాటు తన యాంకరింగ్ తో షోకి ఊహించని టిఆర్పి రేటింగ్ ని కూడా అందించింది అనడంలో సందేహం లేదు. అంతేకాదు బుల్లితెరకు యాంకరింగ్ లో గ్లామర్ అనే సరికొత్త హంగులను తీర్చిదిద్దింది కూడా అనసూయ అని చెప్పవచ్చు. అలా అందరి దృష్టిని ఆకట్టుకొని అందరిలో అటెన్షన్ క్రియేట్ చేసిన ఈమె ఒక్క యాంకరింగ్ లోనే కాదు నటనలో కూడా సత్తా చాటింది. సుకుమార్ – రామ్ చరణ్ కాంబినేషన్లో వచ్చిన రంగస్థలం సినిమాలో రంగమ్మత్త పాత్రతో నటిగా భారీ పాపులారిటీ అందుకున్న అనసూయ.. ఆ తర్వాత పుష్ప సినిమాలో దాక్షాయని పాత్ర పోషించి విలన్ గా అదరగొట్టేసింది. అంతేకాదు రజాకార్ వంటి చిత్రాలతో నటనలో విశ్వరూపం చూపించిన ఈమె.. లేడీ ఓరియంటెడ్ చిత్రాలతో కూడా అబ్బురపరిచింది.

అలా నటన రంగంలో కూడా సత్తా చాటిన అనసూయ ప్రస్తుతం పలు డాన్స్ షోలలో జడ్జిగా కూడా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే. ఇక నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ గ్లామర్ ఫోటోలతోనే కాదు సాంప్రదాయంగా కూడా కనిపించి అలరించే అనసూయ తాజాగా మరోసారి అభిమానుల దృష్టిని ఆకట్టుకుంది. రెడ్ కలర్ పట్టుచీరలో కనిపించి సాంప్రదాయానికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది అని చెప్పవచ్చు. ఇంస్టాగ్రామ్ వేదికగా అనసూయ షేర్ చేసిన ఫోటోలలో రెడ్ కలర్ పట్టుచీర కట్టుకున్న ఈమె.. దీనికి కాంబినేషన్లో గోల్డెన్ కలర్ బ్లౌజ్ ధరించింది. చంద్రాకారపు చెవి దిద్దులు ధరించి, అందమైన హెయిర్ స్టైల్ తో తన మేకోవర్ను ఫుల్ ఫిల్ చేసింది.

40 సంవత్సరాల వయసులో కూడా 20 సంవత్సరాలు అమ్మాయిలా తన అందంతో మెస్మరైజ్ చేస్తోంది అనసూయ. ఇక ప్రస్తుతం అనసూయకు సంబంధించిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. అనసూయ వ్యక్తిగత జీవిత విషయానికి వస్తే భరద్వాజ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈమె.. ఇద్దరు మగ పిల్లలకు జన్మనిచ్చింది. అయితే కూతురు లేదనే బాధ ఇప్పటికీ ఎప్పటికీ ఉంటుందని వెల్లడించిన విషయం తెలిసిందే. ఫ్యామిలీతో కలిసి వెకేషన్ ఎంజాయ్ చేస్తూ అందుకు సంబంధించిన ఫోటోలను, వీడియోలను అభిమానులతో పంచుకుంటూ ఉంటుంది అనసూయ. మొత్తానికి అయితే అనసూయ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Nagendla venkateswarlu, Door no:7-1-107, station road, Narasaraopet, Palnadu District Andhrapradesh- 522601 Editor : GANTYADA APPARAO Mobile : 9059465965, RNI : APTEL/25/A2292, editorpenpower@gmail.com